


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




మహిషాసురమర్దిని అవతారంలో జగన్మాత బెజవాడ దుర్గమ్మ

## ఆంధ్ర రాష్ట్రంపై అమ్మ చల్లని చూపు

తెలుగు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు. సకల చరాచర జీవరాసులను సంరక్షించే శక్తి స్వరూపిణి అయిన కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శక్తి ఆరాధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ నవరాత్రి సందర్భంగా అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని తొమ్మిది అవతారాల్లో దర్శించుకున్నాం. రాక్షస సంహారంతో లోకానికి శాంతి సౌభాగ్యాలు తెచ్చిన ఆ తల్లి చల్లని చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై ఇదేవిధంగా కొనసాగాలి. సంక్షేమం, అభివృద్ధితో ఈ మహాయజ్ఞాన్ని కొనసాగించే నైతిక బలాన్ని అందివ్వాలి. అనునిత్యం పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు, పేదల సేవలో పెన్షన్లు, మహిళామతల్లులకు ఆసరాగా నిలిచే 'దీపం', ఉచిత బస్సు ప్రయాణ పథకం 'స్త్రీశక్తి', బిడ్డలను విద్యావంతుల్ని చేసే 'తల్లికి వందనం', రైతుకు అండగా నిలిచే 'అన్నదాత సుఖీభవ', పేదల చేయిపట్టి అభివృద్ధివైపు నడిపే 'పీ-4' విధానం, పారిశ్రామిక ప్రగతితో ఈ దసరా పండుగ ఇంటింటా వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ... మరొక్కమారు అందరికీ విజయదశమి శుభాకాంక్షలు

-ముఖ్యమంత్రి
నారా చంద్రబాబు నాయుడు



లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### ప్రతీ నెలా..
# పింఛను పండుగ

ప్రతినెలా 1న పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయి. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. ఒకప్పుడు పండుగ చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉండేది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రతి నెలా పండగొస్తోంది.

- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చాం
- తుగ్లక్ పాలన పోయింది... ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- 4న 'ఆటో డ్రైవర్ సేవలో..' పథకానికి శ్రీకారం
- కరెంటు చార్జీలు తగ్గించే దిశగా చర్యలు
- ప్రపంచస్థాయి కంపెనీలకు కేంద్రంగా విశాఖను తయారుచేస్తాం
- రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- విజయనగరం జిల్లా దత్తి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు
- 'పేదల సేవలో' భాగంగా లబ్ధిదారుల ఇళ్లవద్ద పింఛన్లు పంపిణీ

2

### సిండికేట్ ఆరోపణలు
# అవాస్తవం



సాక్షి కథనం పూర్తిగా నిరాధారం
ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధాలు
ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

వివరాలు 7వ పేజీలో

### ఏపీకి నాలుగు
# కొత్త కేవీఎస్‌లు




5

ప్రధాని మోదీ, కేంద్రమంత్రి ప్రధాన్‌కు థాంక్స్ చెప్పిన ముఖ్యమంత్రి, విద్యామంత్రి



### జిఎస్టీ తగ్గింపుతో
# ప్రజలకు మేలు

కుటుంబానికి రూ.10 వేలవరకు ఆదా
మరింత లాభసాటిగా మారనున్న సేద్యం
ప్రజా ప్రభుత్వం కోరుకున్నది ఇదే
గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
70 ట్రాక్టర్లతో అవగాహన ర్యాలీ

వివరాలు 8వ పేజీలో




8

# రాజమండ్రి నుంచి తిరుపతికి విమానం

- వర్చువల్ విధానంలో ప్రారంభం
- పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు, పురందేశ్వరి
- మధురపూడిలో జెండా ఊపిన కందుల దుర్గేష్



### నేడు విజయవాడలో
# సీఎం పర్యటన

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం విజయవాడలో పర్యటించనున్నారు. తొలుత సాయంత్రం 4.30 గంటలకు ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరిగే ఖాదీ సంతకు హాజరై.. ఖాదీ స్టాల్స్ పరిశీలిస్తారు. 6.05 గంటలకు ఎంజీ రోడ్డులో నిర్వహించే విజయవాడ ఉత్సవ్ కార్నివాల్‌లో పాల్గొంటారు. అక్కడనుంచి రాత్రి 7.20కి గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి హాజరవుతారు.





6

### తెలుగు రాష్ట్రాలకు
# భారీ వర్షాలు

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది మరింత బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ.. గురువారం తెల్లవారుజామున వాయుగుండంగా మారే అవకాశం ఉంది. అక్టోబర్ 3న దక్షిణ ఒడిశా ఉత్తర కోస్తాల మధ్య తీరం దాటనుంది. ఈ కారణంగా ఇవాళ కోస్తాంధ్ర, తెలంగాణకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గురువారం, శుక్రవారం తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలుండే అవకాశం ఉందని చెప్పారు. రాగల మూడు రోజులు తీరం వెంబడి 30 కిలోమీటర్లకు పైగా వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు.

## వైభవంగా.. రథోత్సవం



తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీనివాసుడికి రథోత్సవం నిర్వహించారు. మహోన్నత రథంపై శ్రీవారు భక్తులకు అభయప్రదానం చేశారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో తిరుమాడ వీధులు కిక్కిరిసిపోయాయి.



# ప్రతీ నెలా పెన్షన్ పండుగే

- పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చాం
- తుగ్లక్ పాలన పోయింది... ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- 4న 'ఆటో డ్రైవర్ సేవలో..' పథకానికి శ్రీకారం
- కరెంటు ఛార్జీలు తగ్గించే దిశగా చర్యలు
- ప్రపంచస్థాయి కంపెనీలకు కేంద్రంగా విశాఖను తయారుచేస్తాం
- రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- విజయనగరం జిల్లా దత్తి ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు
- 'పేదల సేవలో' భాగంగా లబ్ధిదారుల ఇళ్లవద్ద పింఛన్లు పంపిణీ



గజపతినగరం, దత్తి (చైతన్య రథం): ప్రతినెలా 1న పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని, ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేశామన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 63,50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం.

వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశా'మని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

## పేదలకు న్యాయం చేయడమే ధ్యేయం

గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే రద్దు చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 'లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ.30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ.75 చేశాను. 2014లో రూ.1000, తర్వాత రూ.2000 వేలకు పెంచానని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనే

మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంతో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు వివిధ రకాల పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లు మాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మహిళలున్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం

సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లను 63.77 లక్షలమంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. ఆడబిడ్డలకు వంటింటి కష్టాలు తీర్చాలని దీపం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పథకంవల్ల ఏడాదిలో కోటికి పైగా కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 2.66 కోట్ల సిలిండర్లు సబ్సిడీపై అందించాం. దీనికి రూ.1,718 కోట్లు ఖర్చు పెట్టాం. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే దగ్గర దగ్గరగా మహిళలు 10 కోట్ల ప్రయాణాలు చేయడం ఆనందంగా ఉంది. ఈ పండుగ సీజన్‌లో అన్ని దేవాలయాల్లో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం అమల్లో భాగంగా నెలకు రూ.247 కోట్లు, ఏడాదికి రూ.2,963 కోట్లు స్త్రీశక్తి కోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## రేపు 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం

డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని సీఎం అన్నారు. ఉచిత బస్సు పథకంవల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈనెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షలమంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నాం. సూపర్ సిక్స్‌లో మొదటి హామీ మెగా డీఎస్సీ. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టే అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెట్టి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు నేను అండగా ఉంటాను. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోంది. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## 2029నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు

2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్‌కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 'రాష్ట్రంలో అందరి ఆకలి తీర్చేలా 204 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ పాలసీ త్వరలో తీసుకువస్తున్నాం. అందరికీ రూ.2.5లక్షలమేర ఆరోగ్యబీమా అందిస్తాం. దీంతో రాష్ట్రంలోని 1.63కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభిస్తుంది. పేదలకు రూ.25లక్షల వరకూ ఉచితంగానే వైద్యం అందిస్తాం. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్య తరగతివర్గాలకు ఉపయోగపడేలా ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరిగింది. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దాదాపు రూ.8 వేల కోట్లు తగ్గుతుంది. అయినప్పటికీ జీఎస్టీ 2.0ను స్వాగతిస్తూ శాసన సభలో తీర్మానం చేశాం.

- (మిగతా వివరాలు 3లో)

# ప్రతీ నెలా పెన్షన్ పండుగే





(2వ పేజీ తరువాయి)

కారణం...పేద, మధ్యతరగతి ప్రజలకు రూ.8 వేల కోట్లమేర ప్రయోజనం కలుగుతుంది అనేది మా ఆలోచన. కొత్త శ్లాబుల వల్ల ప్రతి కుటుంబానికి... ప్రతినెలా రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుంది అని సీఎం తెలిపారు.

## భవిష్యత్‌లోనూ కరెంటు చార్జీలు పెంచబోం

ఎన్డీఏ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గించే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. 'సమర్ధ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. గత ప్రభుత్వంలో 9సార్లు కరెంటు ఛార్జీలుపెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. దేశ చరిత్రలో తొలిసారి ట్రూడౌన్‌తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. నవంబర్‌నుంచి యూనిట్‌కు 13 పైసలు తగ్గుతాయి. పిఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు, పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు గరిష్టంగా రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాది

ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. 'ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. గత పాలకులవల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ఆలస్యమైంది. 2026 ఆగస్టునాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తాం. విజయనగరం పేదరికం ఎక్కువగా ఉన్న జిల్లా. వంశధార, నాగావళి,తోటపల్లి, తారకరామ తీర్ధసాగర్ సహా అనేక ప్రాజెక్టులు మేమే ప్రారంభించాం. రాబోయే రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి గోదావరి నుంచి వంశధారకు అనుసంధానం చేయడంవల్ల నీటి ఎద్దడి తీరుతుంది. రూ.25కోట్ల వ్యయంతో సార్వగడ్డ మినీ రిజర్వాయర్ రెండేళ్లలోగా పూర్తిచేసి నీరు అందిస్తాం. మత్స్యకారులకు జెట్టీ కట్టిస్తాం. శాసనా పల్లికి హై లెవల్ బ్రిడ్జ్ మంజూరు చేస్తాం. మర్రివలస నుంచి గజపతినగరం వరకూ నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. అటు విశాఖ నగరానికి టీసీఎస్,కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీకి సమీపంలోనే ట్రైబల్ యూనివర్సిటీ కూడా నిర్మాణమవుతోంది. రూ.1.47 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. విశాఖ, రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేతో దేశమంతటా రవాణాకు కనెక్టివిటీ మెరుగవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం

గతంలో పాలకులు వస్తున్నారంటే పరదాలు కట్టేవారని, సభకు వచ్చినవాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారని ముఖ్యమంత్రి అన్నారు. 'గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవు. 2024లో ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చింది. కొన్ని పార్టీలకు మంచి పనులు చేయడం రాదు. ఇతరులు చేస్తే తట్టుకోలేరు. అడుగడుగునా అడ్డుకునే కుట్రలు చేస్తారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తారు. అలాంటి వారి ఆటలు సాగవు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే అదే వారికి చివరి రోజవుతుంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

## శ్రీవారి ఆశీస్సులతో ముందుకు

నాపై 24 క్లైమోర్ మైన్స్ పేల్చితే... సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామే ప్రాణభిక్ష పెట్టాడు. ఆ స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తాను. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లోనూ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రాణదానం ట్రస్ట్ కింద రూ.688 కోట్ల నిధులను సమీకరించి తిరుపతిలో ఉండే ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం. రాష్ట్రంలో 17 లక్షల శ్రీవారి సేవకులు ఉన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయంటే అందులో సేవకుల కృషి కూడా ఉంది. విదేశాల్లో ఉంటున్న మన తెలుగు డాక్టర్లు ఓ వారం రోజులు తిరుపతిలో పేదలకు వైద్యం చేసి శ్రీవారి దర్శనం చేసుకోమని నేను పిలుపునిచ్చాను. దేశవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మిస్తున్నాం. అలాగే మసీదులు, చర్చిలు కట్టుకోవడానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.









# పేదల పెన్నిధి చంద్రన్న

# పేదల ద్రోహి జలగన్న

| పథకం | సూపర్ సిక్స్-సూపర్ హిట్ (లబ్ది మొత్తం కోట్లలో) | కూటమి పాలనలో లబ్దిదారుల సంఖ్య | నవమోసాలు (వైకాపా పాలనలో లబ్దిదారుల సంఖ్య) |
|---|---|---|---|
| తల్లికి వందనం | రూ.8,654 కోట్లు | 63,77,898 బిడ్డలందరికి | 42,00,000 ఒక్క బిడ్డకే |
| దీపం-2 (దీపం-1లో 58.42 లక్షల గ్యాస్ కనెక్షన్లు మంజూరు) | రూ.1,718 కోట్లు | 2.66 కోట్ల ఉచిత సిలిండర్లు ఇప్పటికే సరఫరా | గ్యాస్ ధరలు రెట్టింపు చేశారు |
| స్త్రీ శక్తి | రూ.2,963 కోట్లు | 8.86 కోట్లమంది మహిళలు ఇప్పటికే ఉచిత ప్రయాణం | - బస్ ఛార్జీలు భారీగా పెంచారు.<br>- డీజిల్, పెట్రోల్ రేట్లు పెంచారు |
| అన్నదాత సుఖీభవ | రూ.3,174 కోట్లు | ఖరీఫ్-రూ.7,000<br>ఖరీఫ్+రబీ రూ.20,000 | రూ.5,000,<br>రూ.13,500 మాత్రమే. |
| యువగళం | ఒక్కో టీచర్ సరాసరి నెల జీతం రూ.40,000 | - మెగా డిఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయులు<br>- మొత్తం ఉద్యోగాలు 4,71,574<br>- 9లక్షల ఉద్యోగాలు కల్పించగల రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిన మంత్రి లోకేష్ | - నెలకు రూ.5వేలు జీతమిచ్చే వాలంటీర్ ఉద్యోగాలూ ఒక ఉద్యోగాలేనా?<br>- కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు.<br>- 11 లక్షల కోట్ల పెట్టుబడులు తరిమివేత |
| పింఛన్లు | -రూ.32,143 కోట్లు (ఏడాదికి).<br>-రూ.1,60,000 కోట్లు (5 ఏళ్లల్లో) | 63,71,595 | ఐదేళ్లలో పింఛన్లకు జగన్ చేసిన ఖర్చు రూ.80వేల కోట్లు మాత్రమే. |
| అన్న క్యాంటీన్లు | | ఇప్పటికే 5.72 కోట్లమంది ఆహారం స్వీకరించారు | అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. |
| ఆటో డ్రైవర్ల సేవలో.. | ఒక్కొక్క డ్రైవర్‌కు రూ.15వేలు | 2,90,234మంది లబ్దిదారులు | -రూ.10వేలు మాత్రమే.<br>-లబ్దిదారులు 2,70,000మంది |
| మత్స్యకారుల సేవలో.. వేట విరామం భృతి | రూ.20,000 | | రూ.10,000 |
| నాయీబ్రాహ్మణ గౌరవ వేతనం | రూ.25,000 | | రూ.15,000 |
| గీతవృత్తిదారులకు | మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్ | | - లేదు.<br>- జే బ్రాండ్ మద్యంవల్ల 30 వేల మాంగల్యాలు మంటగలిశాయి. |
| చేనేత, పవర్ లూమ్స్‌కు ఉచిత విద్యుత్ | చేనేతలకు 200 యూనిట్లు.<br>పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు | | ఉచిత విద్యుత్ లేదు |
| అర్చకులకు గౌరవ వేతనం | రూ.15,000 | | రూ.10,000 |
| ఇమామ్‌లు, మౌజన్లకు | రూ.15,000, రూ.10,000 | | రూ.10,000, రూ.5,000 |
| పీ-4 మార్గదర్శి- బంగారు కుటుంబాలు | | 9,68,513 కుటుంబాలు ఇప్పటికే.. | లేవు |
| వృద్ధాప్య పింఛన్లు | రూ. 4,000 | | రూ.2,250 మాత్రమే |
| దివ్యాంగుల పింఛన్లు | రూ.6,000 | | రూ.3వేలు మాత్రమే |
| కిడ్నీ, తలసేమియావంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు | రూ.10,000 | | రూ.5,000 మాత్రమే |
| మంచానికే పరిమితమైన వ్యాధిగ్రస్తులకు | రూ.15,000 | | రూ.5,000 మాత్రమే |
| ధాన్యం సేకరణ | రూ.12,858 కోట్లు | 55.79 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ | రూ.6,000 కోట్లు మాత్రమే |
| డ్రిప్ సబ్సిడీ | | 90శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 100శాతం | రద్దు చేశారు |
| గృహ నిర్మాణం | ఒక్కో గృహానికి రూ.2.50 లక్షలు.<br>బీసీ, ఎస్సీలకు అదనంగా రూ.50వేలు.<br>ఎస్టీలకు అదనంగా రూ.75 వేలు.<br>ప్రిమిటివ్ ట్రైబ్స్‌కు అదనంగా రూ.లక్ష. | | - రూ.1.08 లక్షలు మాత్రమే.<br>- అదీ మొత్తం నిధులు కేంద్రానివే. |

- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# నా ఆప్తుడి స్మృతికి నివాళి

## బాలయోగి జయంతి సందర్భంగా సీఎం ట్వీట్



అమరావతి (చైతన్య రథం): దళిత నేత, తొలి దళిత లోక్‌సభాపతిగా ప్రతిష్ట సాధించిన జీఎంసీ బాలయోగికి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి ప్రకటించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "దళితనేతగా.. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసి... తొలి దళిత లోక్‌సభ సభాపతిగా దేశానికి ఆదర్శవంతమైన సేవలు అందించి.. తెలుగువారి ప్రతిభను, తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను చాటిన దివంగత గంటి మోహనచంద్ర బాలయోగి జయంతి సందర్భంగా నివాళి. నాకు అత్యంత ఆప్తుడైన ఆ ప్రజానాయకుని స్మృతికి నివాళి అర్పిస్తున్నాను" అని పేర్కొన్నారు.

### ఆదర్శప్రాయుడు బాలయోగి: లోకేశ్

దేశ తొలి దళిత స్పీకర్‌గా విశేష సేవలందించిన జీఎంసీ బాలయోగి జయంతి సందర్భంగా విద్యా మంత్రి లోకేశ్ నివాళి అర్పించారు. "కోనసీమ నుంచి అంచలంచెలుగా ఎదిగిన ఆయన మంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా తనదైన ముద్ర వేశారు. దేశ రాజకీయాలలో తెలుగువారి సత్తా చాటారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషిచేసిన బాలయోగి జీవితం ఎంతోమందికి ఆదర్శం. వారి జయంతిని పురస్కరించుకుని పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను స్మరించుకుందాం" అని లోకేశ్ పెట్టిన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు భూసేకరణ

## ఆటంకం కలిగిస్తే ఉపేక్షించం: సీఎం చంద్రబాబు



విశాఖపట్నం (చైతన్య రథం): గూగుల్ డేటా సెంటర్ కోసం భూసేకరణలో రైతులకు తెలీకుండా కోర్టులో తప్పుడు కేసులు ఫైల్ చేసిన ఉదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విశాఖ ఎయిర్ పోర్టులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ సీఎంకు స్వాగతం పలికిన అనంతరం డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిని.. ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎంకు వివరించారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు ఆటంకాలు సృష్టించే ఆలోచనతో వైకాపా పెద్దల తరపున పనిచేస్తున్న బినామీ విషయంలో గట్టి చర్యలకు సీఎం ఆదేశించారు. రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేయడం.. ఆ పేర్లలో మృతిచెందిన రైతు పేరు ఉండడంపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భూములిచ్చిన రైతులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. భూసేకరణ ప్రాంతాల్లో ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత దాన్ని పెంచడమనేది ఎక్కడా లేదని.. కేవలం ఇక్కడి రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ధర పెంచామనే విషయాన్ని గ్రహించాలని సీఎం పేర్కొన్నారు. త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు.

# గోదావరి ఉగ్రరూపం

## ధవళేశ్వరం వద్ద 13.6 అడుగులకు చేరిన నీటిమట్టం



రాజమహేంద్రవరం (చైతన్య రథం): గోదావరికి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. అఖండ గోదావరి తీరం వరద గుప్పిట్లో ఉంది. ధవళేశ్వరం ఆనకట్టవద్ద నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 13.6 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. 12.61 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మహారాష్ట్ర, తెలంగాణతోపాటు దండకారణ్యం, పరిసర ప్రాంతాల్లోని ఉప నదులన్నీ ఉప్పొంగి ప్రవహించడంతో ఆ వరదనీరు గోదావరిలోకి చేరుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని లంకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.


# కృష్ణకు వరద ఉధృతి

# హంసవాహన తెప్పోత్సవం రద్దు

విజయవాడ (చైతన్య రథం): ఇంద్రకీలాద్రిపై దసరాఉత్సవాల ముగింపులో భాగంగా విజయదశమి రోజున నిర్వహించే హంసవాహన తెప్పోత్సవం ఈ ఏడాది రద్దయ్యింది.కృష్ణా నదికి భారీగా వరద వస్తున్న తరుణంలో అమ్మవారి తెప్పోత్సవం నిర్వహణ అసాధ్యమని నీటిపారుదల శాఖ అభిప్రాయపడింది. తెప్పోత్సవానికి ఎన్వోసీ ఇచ్చేందుకు నిరాకరించింది. 2022, 2023లో కూడా దశమి రోజు వర్షం కురవడంతో తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. మహా మండపంలో ఉత్సవమూర్తులను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. గతేడాది వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా నదిఒడ్డున దుర్గాఘాట్‌పై సిద్ధం చేసిన హంస వాహనంపై పూజ కార్యక్రమం మాత్రమే నిర్వహించారు. ఈ ఏడాది వరద ప్రవాహం ఆరున్నర లక్షల క్యూసెక్కులకు మించి ఉంది. ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్న నేపథ్యంలో తెప్పోత్సవ నిర్వహణను అధికారులు రద్దు చేశారు.



# ఏపీకి నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు!





- ప్రధానికి థాంక్స్ చెబుతూ ముఖ్యమంత్రి ట్వీట్
- నాణ్యమైన విద్యకు 4కేవీఎస్‌లు వరం: లోకేశ్

అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు ప్రకటించడం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ.. ఏపీలో నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాల స్థాపనకు ఆమోదం తెలిపింది. మంగసముద్రం (చిత్తూరు), బైరుగనిపల్లె (కుప్పం మండలం, చిత్తూరు), పలాస (శ్రీకాకుళం), శాఖమూరు (అమరావతి) ప్రాంతాల్లో కేవీఎస్‌ల స్థాపనకు కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు సీఎం చంద్రబాబునాయుడు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ, విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ చొరవ మన రాష్ట్రంలో గతంలో సేవలు అందని ప్రాంతాలలో నాణ్యమైన విద్యను పొందే అవకాశాన్ని గణనీయంగా పెంచుతుంది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు గణనీయంగా ఉన్న ప్రాంతాల పెరుగుతున్న అవసరాలను కూడా తీరుస్తుంది. ధన్యవాదాలు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### నాణ్యమైన విద్యకు ఇది వరం: లోకేశ్

సంస్కరణలతో నాణ్యమైన విద్య అందించేందుకు వేగంగా అడుగులేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు -నాలుగు కేంద్రీయ విద్యాలయాలు కేటాయించడం గొప్ప వరమని విద్యా మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పడానికి సంతోషిస్తున్నా. ఏపీలో నాణ్యమైన విద్యను పెంపొందించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.

## విజయవాడ దుర్గమ్మకు

# తితిదే సారె

విజయవాడ (చైతన్య రథం): ఇంద్రకీలాద్రిపై శ్రీమహిషాసుర మర్దిని అలంకారంలో ఉన్న అమ్మవారికి తితిదే బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, నన్నపనేని సదాశివరావు, టి జానకిదేవి, ఎ రంగశ్రీ పట్టువస్త్రాలు సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ఆదేశాల మేరకు తితిదే తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు వచ్చామని సుచిత్ర ఎల్లా తెలిపారు. అమ్మవారికి మహర్నవమి రోజున పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దుర్గమ్మ కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. నన్నపనేని సదాశివరావు మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని చూపు రాష్ట్ర ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. తిరుమలలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమ్మవారు మరింత శక్తినిచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేలా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నామన్నారు. సారెతో ఆలయానికి విచ్చేసిన తితిదే బృందానికి దుర్గగుడి అధికారులు ఘన స్వాగతం పలికారు.



# సూపర్‌సిక్స్ హామీలు సూపర్ హిట్

- కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి
- గత ప్రభుత్వంలో ఏ పనులూ చేయలేదు
- ఐదేళ్లూ బందరు పోర్టును గాలికొదిలారు
- కేంద్రం నిధులూ మురిగిపోయేలా చేశారు
- అభివృద్ధిపై ప్రశ్నిస్తే పేర్ని విమర్శలు సిగ్గుచేటు
- బందరుని సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసినందుకు చూసి ఓర్వలేక జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసుకున్నాం. ఉచిత బస్సు, గ్యాస్, అన్నదాత సుఖీభ వ, పెన్షన్లు, మెగా డీఎస్సీ సహా అన్ని హామీలు పక్కాగా అమలు చేశాం. మెగా డీఎస్సీతో 16 వేల ఉపాధ్యాయ నియామకాలను రికార్డు సమయంలో చేసి చూపించాం. రోడ్ల నిర్మాణాలు పకడ్బం దీగా చేస్తున్నాం. అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్య మిస్తున్నాం. ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఐదేళ్లు అధికారంలో ఉండి జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తే.. మేము జిల్లా, పార్లమెంటు, నియోజకవర్గం, మండలం యూనిట్‌గా అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నాం. పెత్తనం చెలాయించడానికి మాత్రమే అధికారాన్ని పేర్నినాని వాడుకున్నారు. నిత్యం రోడ్డెక్కి అడ్డగోలుగా మాట్లాడే పేర్నినాని ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా బందరు పోర్టును ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అమృత్ పథకం ద్వారా రావాల్సిన నిధులను కూడా వెనక్కి మళ్లేలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించాం.

మున్సిపల్ కార్యాలయం నిర్మాణ పనులను గత ఐదేళ్లూ నిర్లక్ష్యం చేశారు. మున్సిపాలిటీలో బడ్జెట్ గత ఐదేళ్లూ ఆమోదిం చకుండా కుట్రలు చేశారు. ఎంపీ నిధులు తీసుకొచ్చారని కుట్రతో ఆపేయడానికి సిగ్గుపడాలని ఎద్దేవా చేశారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.302 కోట్లు కేంద్రం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ.. పనులు చేయకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. కూటమి అధికారంలోకి రాగానే నియోజకవర్గం వ్యాప్తంగా 68 పనులకు నిధులు తీసుకొచ్చామన్నారు. గత ఐదేళ్లు కాలువల్లో తూడు తొలగించకుండా రైతులను ముప్పుతిప్పలు పెట్టారు. కూటమి అధికారంలోకి రాగానే పనులు చేపట్టి రైతుల మోములో చిరు నవ్వులు పూయించాం. చిన్నాపురం బ్రిడ్జి కూలిపోతే నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నాం. విజయవాడ రోడ్డును రూ.2 కోట్ల వ్యయంతో చేపట్టాం. మూడు స్తంభాల సెంటర్ నుండి రైల్వే స్టేషన్ వరకు 80 అడుగులకు విస్తరించేందుకు కార్యాచరణ చేపట్టాం. ఖేలో ఇండియా పథకం కింద రూ.13 కోట్లు తీసుకొస్తే.. ఆ పనుల్ని రద్దు చేసి ఆ ఆ భూములను కూడా నాశనం చేశారు. కూటమి వచ్చాక తిరిగి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించినట్లు చెప్పారు.

### పేర్ని విమర్శలు సిగ్గుచేటు

నియోజకవర్గంలో అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే వ్యక్తిగత విమ ర్శలు, కుటుంబం గురించి మాట్లాడడానికి పేర్నినాని సిగ్గుపడాలి. వ్యక్తిగత విమర్శలు చేస్తున్న పేర్నినాని.. మేము కూడా వ్యక్తిగత విషయాలు మాట్లాడితే మీరు మీ తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. కుటుంబ వ్యవస్థపై గౌరవం ఉంది కాబట్టే.. పేర్ని నాని చేసిన పాపాలకు మహిళలను అరెస్టు చేయడం ఇష్టం లేక అడ్డుకున్నాం. బియ్యం మాఫియా నుండి పేర్ని నాని ఖాతాలో డబ్బు జమకావడం వాస్తవం కాదా అని ప్రవ్నించారు. ఖాతాలో పడిన సొమ్ముతో సంబంధం లేదనడానికి పేర్నినానికి సిగ్గని పించడం లేదా? దొంగతనం చేసి డబ్బులు కట్టేస్తే దొర అయి పోతారా అని ప్రశ్నించారు. దేవాలయం భూములు వేలం నిర్వహించడం తప్పా అని అడుగుతున్న పేర్ని నాని... ఆ భూము లు మీ పేరుతో ఎందుకు బదిలీ అయ్యాయో సమాధానం చెప్పా లన్నారు. దేవాలయం భూములను ఎలా బదిలీ చేసుకున్నావ్? విద్యుత్ టవర్ స్థలం నుంచి తప్పించడం అధికార దుర్వినియోగం కాదా? కులాలు మతాల మధ్య చిచ్చు పెట్టాలనుకుంటే.. ప్రజలు సహించబోరని హెచ్చరించారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబును ఉద్దేశపూర్వకంగా బూతులు తిట్టించి తిరిగి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని పోలీసులను బెదిరిస్తున్నారు. తప్పు చేసిన వాడిని నిలదీస్తే కులాల పేరుతో రాజకీయం చేస్తావా? ఏ రజక సోదరు డిని వెనకేసుకు వస్తున్నావో.. అదే రజక సామాజిక వర్గానికి చెంది న వారి 50 ఇల్లు కూలగొట్టింది నీవు కాదా? జెడ్పీ చైర్మన్ గురించి మాట్లాడే పేర్ని నాని.. పోతేపల్లిలో గౌడ సోదరులపై వైసీపీ కార్య కర్తలతో దాడి చేయించడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. బాలకృష్ణను కాపాడారని చెబుతున్న పేర్ని నాని..తమ కుటుంబా న్ని కాపాడిందెవరో మాట్లాడమంటారా అని ప్రశ్నించారు. మాకు సంస్కారం, విలువలు ఉన్నాయి కాబట్టే సంయమనంతో ఉన్నామ ని హెచ్చరించారు. సినీ ప్రముఖులను చర్చల కోసం పిలిచి గేటు నుంచి నడిపించడమే కాకుండా దండాలు పెట్టించుకుని ఇప్పుడు డ్రామాలాడడానికి సిగ్గుపడాలని హితవుపలికారు. మున్సిపల్ డ్రైనేజీ కోసం ఎంపీ కేంద్రానికి లేఖ రాస్తే.. ఆ బృందం రాకుండా అడ్డుకున్న నీచ సంస్కృతి పేర్ని నానిది. బందరు అభివృద్ధి కోసం నిత్యం శ్రమించిన బాలశౌరి గారిని అభివృద్ధి పనుల్లో భాగస్వా ములు కాకుండా అడ్డుకోవడం నిజం కాదా? గతంలో నియోజక వర్గ అభివృద్ధి కోసం రూ.200 కోట్లు తీసుకొస్తే ఆ పనులు కూడా జగన్ రెడ్డి నిలిపివేశాడు. ఇళ్ల స్థలాల పేరుతో కుట్రలు చేశారు. బందరుకు పేర్ని నాని కుటుంబం చేసిన ద్రోహాన్ని ప్రజలందరికీ వివరిస్తామని హెచ్చరించారు. అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కాబోతున్నాయి. అనకా పల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్, కర్నూలు ఇండస్ట్రియల్ పార్క్ పూర్తి చేస్తాం. కూటమిని విడదీయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి రక రకాల కుట్రలు చేస్తున్నారు. 2047 నాటికి దేశంలోనే అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడం కోసం కూటమి నాయకులంతా కష్టబడి పని చేస్తున్నామని పేర్కొన్నారు.

## పెన్షన్ల పెంపు చరిత్రాత్మకం నిర్ణయం

**దేశంలోనే అత్యధికంగా ఇస్తున్న రాష్ట్రం - గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి**



ఏలూరు/ఆగిరిపల్లి(చైతన్యరథం): ఆగిరిపల్లి మండలం అడవి నెక్కలం - అంబేద్కర్, బుడ్డగూడెం కాలనీలలో బుధవారం గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. ఏలూరు జిల్లాలో 2,60,765 మందికి రూ.114.14 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. ముందుగా బుడ్డగూడెం కాలనీ వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహా నికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభు త్వం రాష్ట్రం మీద రూ.14 లక్షల కోట్ల అప్పులు భారం పెట్టినా ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబె ట్టుకునేలా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఒకేసారి పెన్షన్లు పెంచి మూడు నెలల బకాయిలతో కలిపి అందజేశామన్నారు. రాష్ట్రంలో పెన్షన్లుదారులకు పంపిణీ చేసే సొమ్ము ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పది రెట్లు ఎక్కువ అని, దేశంలోనే మన రాష్ట్రం అత్యధిక పెన్షన్లు పంపిణీలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్ప గా చేస్తే చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందజేస్తున్నదని, సద్వినియోగం చేసుకుని మంచి ఆరోగ్యంతో సమాజంలో గౌరవంగా జీవించాలని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు అందజేయడం జరుగుతుందని, లబ్ధిదారులు భవిష్యత్తు అవసరాలు కోసం కొంత పొదుపు చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎంపీడీవో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్‌కుమార్, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక

అమరావతి(చైతన్యరథం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని విపత్తుల నిర్వహణ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి విశాఖపట్నానికి 400 కి.మీ, గోపాల్‌పూర్ (ఒడిశా)కి 420 కి.మీ పారాదీప్ (ఒడిశా)కి 500 కిమీ దూరంలో కేంద్రీ కృతమైంది. శుక్రవారం తెల్లవారుజామున గోపాల్‌పూర్-పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల భారీ వర్షాలు, దక్షిణకోస్తాలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక్కడ రెడ్ అలర్ట్ జారీ చేశారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పిడుగులతో కూడి న మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఇక్కడ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు.

## పెన్షన్ల పెంపు విప్లవాత్మక మార్పు

- గత ప్రభుత్వం బటన్లు నొక్కిన శ్రద్ధ
- ప్రజల బాగోగుల మీద పెట్టలేదు
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని తీరుగూడెంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో స్వయంగా పాల్గొన్న మంత్రి అనంతరం మీడియాతో మాటాడారు. నిడదవోలు నియోజక వర్గంలో 35 వేల మందికి రూ.15.31 కోట్ల విలువైన పెన్షన్లను అందిస్తున్నామని వెల్లడించారు. నిడదవోలు పట్టణం వ్యాప్తంగా 4224 మందికి రూ.1,89,19,500 విలువైన పెన్షన్లను ప్రతి నెలా ఇవ్వడం జరుగుతుందన్నారు.

కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా కూడా, గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లినప్పటికీ సూపర్ సిక్స్‌లో భాగంగా సామాజిక పెన్షన్లను పెంచామని గుర్తు చేశా రు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మి కులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకిచ్చే రూ.3,000 పెన్షన్‌ను రూ.4,000 చేసామన్నారు. దివ్యాంగుల కు రూ.6000, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేయించు కున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ రోగులకు రూ.10 వేలు, పూర్తిస్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, అనా రోగ్యంతో మంచానపడి లేవలేని స్థితిలో ఉన్న వారికి, వీల్ చెయి ర్‌లో ఉన్న వారికి, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇప్పటివరకు అందిస్తున్న రూ.5 వేల పెన్షన్‌ను ఒకేసారి రూ.15 వేలు పెంచి ప్రతినెలా 1వ తేదీనే గుమ్మం వద్దకు వెళ్లి ఇస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెల పెన్షన్ బకా యిలు కలిపి జూలైలో రూ.7,000 పెన్షన్ అందించామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ యోజన కింద రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. తొలి దశలో రైతన్నల ఖాతాలో రూ.7 వేలు జమ చేశామని గుర్తు చేశారు.

మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించామన్నారు. రికార్డ్ సమ యంలో పరీక్షలు నిర్వహించి ఇటీవలే ఎంపికైన అభ్యర్థులకు అమరావతిలో అపాయింట్‌మెంట్ ఆర్డర్లు కూడా అందజేశా మన్నారు. దీపం 2 పథకం ద్వారా ఏటా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం బటన్లు నొక్కడం మీద పెట్టిన శ్రద్ధ ప్రజల బాగోగులపై పెట్టలేదని విమర్శించారు. రూ. 2000 పెన్షన్‌ను రూ. 3000 చేసేందుకు ఐదేళ్ల కాలం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం రూ. 3000 పెన్షన్‌ను రూ.4000 చేసిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు పేదలకు ఆర్థికంగా ధీమానిస్తుందని వెల్లడించారు.

చైతన్యరథం

# మద్యం సిండికేట్ ఆరోపణలు అవాస్తవం

- సాక్షి కథనం పూర్తిగా నిరాధారం
- ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధాలు
- గత ప్రభుత్వంలోనే అతిపెద్ద కుంభకోణం
- అరెస్టు భయంతోనే ప్రభుత్వంపై బురద
- ఖండించిన ఎక్సైజ్ శాఖ

అమరావతి(చైతన్యరథం): ప్రభుత్వం మద్యం సిండికేట్‌కు ప్రోత్సహించి వినియోగదారులను దోచుకోవడానికి అవకాశం కల్పి స్తోందని సాక్షి పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా నిరాధారమైనదని ఎక్సైజ్ శాఖ ఒ ప్రకటనలో ఖండించింది. 2014-19 మధ్య కాలంలో ప్రభుత్వం మద్యం లైసెన్స్‌దారులకు అనుకూలం గా ప్రివిలేజ్ ఫీజును రద్దు చేసిందని, అదేవిధంగా ఇప్పుడు బార్లకు ఏఆర్ఈటీని తొలగించడానికి సిద్ధంగా ఉందననేది పూర్తిగా అబ ద్ధమని వివరించారు. ప్రివిలేజ్ ఫీజును 2015లో ఒక విధానపర మైన నిర్ణయంగా రద్దు చేశారు. మద్యం షాపుల కేటాయింపును సులభ తరం చేయడానికి, లైసెన్స్‌దారులు నిబంధనలను కచ్చి తంగా పాటించేలా చేయడానికి అనేక విధానపరమైన అంశాలను పరిశీలించి తీసుకున్న నిర్ణయం. మద్యం సిండికేట్ బార్ల అప్పగిం త ప్రక్రియను హైజాక్ చేసిందని, దరఖాస్తులు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదని, ఏఆర్ఈటీని తొలగించాలని డిమాండ్ చేస్తోందని చెప్పడం నిజం కాదు. నిజానికి నవంబర్ 2019 వరకు బార్‌లు, మద్యం షాపులకు ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్ ధర ఎప్పుడూ ఒకేలా ఉండేది. 2019 నవంబర్‌లో మద్యం షాపులతో పోలిస్తే బార్‌లపై మూడు రెట్లు అదనంగా ఏఆర్ఈటీ విధించారు. దీనివల్ల ఒకే రకమైన మద్యానికి వేర్వేరు ధరలు ఏర్పడ్డాయి. ఇలాంటి విధానాన్ని దేశంలో ఎక్కడా అమలు చేయలేదు. బార్లపై విధించిన ఏఆర్ఈటీ చాలా అధికంగా ఉందని గుర్తించి సెప్టెం బర్ 2020లో దానిని ఇష్యూ ధరలో 10 శాతానికి తగ్గించారు. అయితే మద్యం షాపులు, బార్‌ల మధ్య ఇన్‌వాయిస్ ధరలో వ్యత్యా సం కొనసాగుతూనే ఉంది. ఇది రాష్ట్ర పన్నుల విధానానికి పూర్తి విరుద్ధంగా జరిగింది. ఈ వ్యత్యాసం మార్కెట్‌ను తీవ్రంగా దెబ్బ తీసిందని, ముఖ్యంగా 2019-24 మధ్యకాలంలో షాపుల నుంచి బార్‌లకు మద్యం అక్రమంగా తరలించడం వంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు అవకాశం కల్పించింది.

ఈ విధానాన్ని సరిదిద్ద డం, తద్వారా అక్రమ వ్యాపారాలకు అవకాశం లేకుండా షాపులు, బార్లు రెండూ సజావుగా పనిచేయడానికి ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్ హెూల్‌సేల్ ధరలలో పారదర్శకతను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నాం. బార్ల పాలసీ ప్రక్రియను మద్యం సిండికేట్ పూర్తిగా స్వాధీనం చేసుకుందనే ఆరోపణ పూర్తిగా నిరాధారమైనది. ఇప్పటి వరకు ఓపెన్, రిజర్వ్‌డ్ కేటగిరీలలో నోటిఫై చేసిన 924 బార్లలో 625 బార్లను ప్రతి జిల్లాల కలెక్టర్లు లాటరీ నిర్వహించి గెలుపొందిన వారికి కేటాయించారు. నిజానికి 2022-25 బార్ పాలసీ ప్రకారం 1,149 దరఖాస్తులు వస్తే.. 2025-28 బార్ పాలసీలో 2,873 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు రుసుము రూపంలో కూడా ప్రస్తుత పాలసీ ద్వారా గతంలో రూ.91 కోట్లు మాత్రమే వస్తే.. ప్రస్తుత పాలసీలో రూ.143.65 కోట్లు వచ్చాయి. ఏఆర్ఈటీ ద్వారా సంవత్సరానికి రూ.500 కోట్లు లభిస్తోందనే ఆరోపణ కూడా నిజం కాదు. ప్రస్తుత బార్‌ల ప్రకారం 2025-26 సంవత్సరానికి ఇది సుమారు రూ.225 కోట్లు ఉంటుందని అంచనా వేయడం జరిగింది.

బార్లలో రూ.99 (180 ఎంఎల్) మద్యం అమ్మకాలకు అనుమ తిస్తున్నారనే ఆరోపణ కూడా పచ్చి అబద్ధం. కేబినెట్ ఉప సంఘం సమావేశంలో 2019 ప్రవేశపెట్టిన బార్ పాలసీ గురించి కీల కంగా చర్చించడం జరిగింది. ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్ ఉత్పత్తుల కు అదనంగా ఏఆర్ఈటీ(అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్) విధిం చడం గురించి, తద్వారా కలిగిన ఇబ్బందులు, మద్యం షాపుల నుంచి బార్‌లకు మద్యం అక్రమంగా తరలించడం వంటి అంశా లపై కూడా చర్చించారు. వాస్తవాలన్నింటినీ వక్రీకరించి సాక్షి పత్రికలో తప్పుడు కథనాలు ప్రచురించడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం. 2019-24 మధ్య కాలంలో జరిగిన మద్యం అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడం, ప్రస్తుతం అమలు చేసిన మద్యం పాలసీకి మద్యం ప్రియుల నుంచి మంచి స్పందన రావ డంతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా సాక్షి అబద్ధాలను ప్రచురి స్తోంది. దేశ చరిత్రలోనే 2019-24 మధ్య రాష్ట్రంలో జరిగిన మద్యం కుంభకోణం అత్యంత తీవ్రమైనది.

మద్యం కుంభ కోణం పై అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తుండడం, అరెస్టు తప్పదనే భయంతో ప్రభుత్వంపై బురద జల్లేందుకు సాక్షి పత్రికలో తప్పుడు కథనాలను ప్రచురించి మభ్యపెట్టాలని ప్రయత్నిస్తోందని తెలిపింది.



## లక్కిరెడ్డిపల్లిలో టీడీపీ కార్యకర్తల సమావేశం

- పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లి(చైతన్యరథం): టీడీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం బుధవారం మధ్యాహ్నం జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. రాబోయే రోజులలో పార్టీని బలోపేతం చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున పాల్గొన్నారు.

### డీ అడిక్షన్ సెంటర్ల బలోపేతానికి

# రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు

- యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి
- ఆసుపత్రుల్లో పెరిగిన ఓపీ, ఐపీ సేవలు
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడి



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వ్యసన విమోచన కేంద్రాలు (డీ-అడిక్షన్ సెంటర్లు) బలోపేతానికి రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. జిల్లా, బోధనాసుపత్రుల్లో 21 కేంద్రాల్లో వైద్య పరిక రాలు, మందులు, మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థ మెరుగుపరచడం, సిబ్బందికి ప్రోత్సాహకాలు, అవగాహన కార్యక్రమాలు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఎక్సైజ్ శాఖకు ప్రతిపాదనలు వెళ్లాయి. 21 కేంద్రాల ద్వారా వ్యసనల బారినపడిన వారిని ఆ వ్యసనాలు నుంచి బయటకు తెచ్చి సన్మార్గంలో నడిచే విధంగా కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న జరుపుకునే జాతీయ మాదకద్రవ్య వ్యసన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంత్రి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సందేశమిచ్చారు. ఈ విమోచన కేంద్రాల ద్వారా నిపుణులతో చికిత్స, ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తున్నాం. ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశం వ్యసనాలకు గురైన వారికి కొత్త జీవితం ప్రసాదించడమని తెలిపారు. 2023-24లో 18,147 మంది ఇన్-పేషెంట్లు, 1,65,028 మంది అవుట్-పేషెంట్లు సేవలు పొందారు. 2024 నుంచి సెప్టెంబర్ 2025 నాటికే అత్యధికంగా 22,909 మంది ఇన్-పేషెంట్లు, 1,30, 513 మంది అవుట్-పేషెంట్లు ఈ కేంద్రాల ద్వారా సేవలు పొందారని వివరించారు.

**కేంద్రం నుంచి నిధులు**

మత్తు పదార్థాల వినియోగం కుటుంబాలను, సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల వినియోగం మరియు రవాణాను అరికట్టేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటోంది. కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడానికి, కేంద్రాల నిర్వహణకు సుమారుగా రూ.6 కోట్లు ప్రతి ఏటా విడుదల చేస్తోందని తెలిపారు.

**నషా ముక్త్ భారత్ అభియాన్**

గ్రామీణ, పట్టణ స్థాయిలలో అవగాహన ర్యాలీలు, పాఠశాల, కళాశాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువ వాలంటీర్లు, ఎన్జీఓలు, విద్యాసంస్థలు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగమై అవగాహనను విస్తరించ డంలో ముందుండి పనిచేస్తున్నారు. జిల్లా స్థాయిలో డ్రగ్ అవ గాహన క్లబ్బులు ఏర్పాటు చేసి యువతలో మత్తు వ్యసన వ్యతి రేక సందేశాన్ని వ్యాప్తి చేస్తున్నారని వివరించారు.

## దక్షిణకొరియాలో మంత్రి నారాయణ పర్యటన

- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ సందర్శన
- రెండు కంపెనీల ప్రతినిధులతో భేటీ



దక్షిణకొరియా/అమరావతి: దక్షిణకొరియా పర్యటనలో ఉన్న పురపాలక మంత్రి పొంగూరు నారాయణ బుధవారం సియోల్ సమీపంలోని పాంగ్యోలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను సందర్శిం చారు. పర్యావరణ హితంగా చెత్త నుంచి విద్యుత్‌ను తయారు చేస్తున్న ప్లాంట్‌ను పరిశీలించారు. మున్సిపాలిటీల్లో ఉత్పత్తయ్యే ఘన వ్యర్థాలను 1000 డిగ్రీలకు పైగా వేడిలో తగులబెట్టి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. ఏపీలోనూ చెత్త రహిత మున్సి పాలిటీల కోసం వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు మరో ఆరు ఏర్పాటు చేస్తున్నారు. పాంగ్యో ప్లాంట్‌లో ఉపయోగిస్తున్న టెక్నాలజీ, విద్యుత్ తయారీ అంశాలను మంత్రికి దక్షిణకొరియా అధికా రులు వివరించారు. అంతకు ముందు కున్వా ఇంజినీరింగ్, గ్లోబల్ థీమ్ పార్క్ రిసార్ట్స్ అండ్ హెూల్డింగ్స్ చైర్మన్‌లతో భేటీ అయ్యారు. టూరిజం, ఎంటర్ టైన్ మెంట్ రంగాల్లో అగ్రగామి గా ఉన్న (జీటీఆర్‌హెచ్) స్మార్ట్ సిటీల నిర్మాణం, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, గ్లోబల్ థీమ్ పార్క్ డెవలప్ మెంట్‌పై చర్చించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో ఆర్థిక భరోసా

- తొలి నెల నుండే రూ.4000 పెన్షన్
- జగన్ రూ.3 వేలు ఇస్తామని దగా చేశారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలోని ఏ ఒక్క పేద కుటుం బం కూడా ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడకుండా చూసుకోవ డమే తక్షణ కర్తవ్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు మచిలీపట్నం 12వ వార్డులో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, బెడ్ రిడెన్ బాధితులకు పెన్షన్లు అందించారు. రాష్ట్రంలో పేదలకు ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రూ.200 ఉండే పెన్షన్ రూ.2000 చేశాం. జగన్‌రెడ్డి రూ.3000 చేస్తానని మాటిచ్చి అధికారంలోకి వచ్చాక దగా చేశాడు. కూటమి అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం రూ.4000 అందిస్తున్నాం. అది కూడా ఏప్రిల్ నుండే అమలు చేస్తూ రూ.7000 ఇచ్చాం. దివ్యాంగులకు రూ.6000, డయాలసిస్ బాధితులకు రూ.10 వేలు, బెడ్ రిడెన్ బాధితులకు రూ.15 వేలు అందిస్తు న్నాం. 64 లక్షల మందికి ఒకటో తేదీనే అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా పేదలకు అండగా నిలుస్తున్నా మన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలి. తద్వారా వచ్చే సంపద ను పేదలకు పంచి పెట్టాలనేదే కూటమి ప్రభుత్వ ధ్యేయమ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఒక్కరికీ తొలిరోజునే పెన్షన్ అందిస్తున్నాం. స్పౌజ్ పెన్షన్లను కూడా తొలి నెలలోనే అమలు చేస్తున్నాం. నియోజకవర్గంలో ఈ ఒక్క నెలలోనే 500కి పైగా స్పౌజ్ పెన్షన్ల మంజూరు ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా నిలిపివేసిన 1.61 లక్షల పెన్షన్లను కూడా పునరుద్ధరించామన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నాం. తల్లికి వందనం పథకాన్ని 68 లక్షల మందికి అమలు చేశాం. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు అంది స్తున్నాం. ఇప్పటికే రూ.7 వేలు జమ చేశాం. త్వరలో మరో రూ.7 వేలు ఇవ్వబోతున్నాం. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేసి చూపించాం. సంక్షేమంతో పాటుగా అభివృద్ధికి అగ్రతాంబూలం వేస్తున్నాం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి శ్రీకా రం చుట్టాం. రాష్ట్రాభివృద్ధి కోసం నిత్యం తపిస్తున్న ముఖ్యమం త్రి చంద్రబాబుకు ఆ దైవం ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

చైతన్యరథం

# రాజమండ్రి నుంచి తిరుపతికి విమానం

- రాజమండ్రి నుంచి తిరుపతికి విమానం
- వర్చువల్ విధానంలో ప్రారంభం
- పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు, పురందేశ్వరి
- మధురపూడిలో జెండా ఊపిన కందుల దుర్గేష్

రాజమండ్రి (చైతన్యరథం): రాజమండ్రి-తిరుపతి మధ్య నూతన విమాన సర్వీసును బుధవారం ఢిల్లీ నుంచి కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి వర్చువల్‌గా ప్రారంభించారు. అల యన్స్ ఎయిర్ సంస్థ ఆధ్వర్యంలో వారానికి మూడురోజులు (మంగళ, గురు, శనివారాలు) రాజమండ్రి నుంచి తిరుపతి మధ్య ఈ విమాన సర్వీసులు నడవనున్నాయని తెలిపారు. ఉదయం 7:40 గంటలకు తిరుపతిలో బయలుదేరి 9.25 గంటలకు రాజ మండ్రి చేరుకుని.. ఉదయం 9.50 గంటలకు రాజమండ్రిలో బయలుదేరి ఉదయం 11.20 గంటలకు తిరుపతి చేరుకుం టుంది. ఈ విమాన సర్వీసు ప్రారంభంతో రాజమండ్రి తిరుపతి మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నుంచి మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి రూరల్ అర్బన్, రాజానగరం ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెం కటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా రాజ మండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇది రాజమండ్రి వాసులకు ఓ మంచి కానుక. గతంలో కూడా రాజమండ్రి విమానాశ్రయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఢిల్లీ, ముంబైకి కూడా విమాన సర్వీసులు గతంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. ఉభయ గోదావరి జిల్లా వాసులందరికీ సాంస్కృతిక రాజధాని రాజమండ్రి నుంచి ఆధ్యాత్మిక రాజధాని తిరుపతికి విమాన సర్వీసు ప్రారంభిం చడం ఒక కానుకగా ఆయన అభివర్ణించారు. రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన టికెట్లు



మొదలు పెట్టగానే వెంటనే టికెట్లు అన్నీ బుక్ అయిపోయాయి. డిమాండ్ ఉన్న మార్గాల్లో టికెట్లు రేట్లు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజమండ్రి నుంచి తిరుపతి వరకు నడిచే విమాన సర్వీసులో మూడు నెలలపాటు మొదటి 35 సీట్లు రూ.1999, తర్వాత 35 సీట్లు రూ.4000కే అందించడం జరుగు తుందన్నారు. రాజమండ్రి ఎయిర్‌పోర్టులో 2వ టెర్మినల్ కూడా నూతనంగా నిర్మిస్తున్నాం. పనులు చురుగ్గా సాగుతున్నాయని త్వరలోనే అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజమండ్రి నుంచి షిరిడి గోవా అహ్మదాబాద్ వారణాసి ఇతర ప్రాంతాలకు కూడా ఎయిర్ సర్వీసులు ప్రారంభించాలని ప్రజా ప్రతినిధులు ప్రజలు కోరు కుంటున్న నేపథ్యంలో వాటిని కూడా ప్రారంభించ డానికి ప్రయ త్నం చేస్తామని హామీ ఇచ్చారు. బెంగళూరుకు ఇప్పటికే ఒక ఎయిర్ సర్వీసు నడుస్తోందని, వీటికి అదనంగా మరో సర్వీస్ ని కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. రాజమండ్రి నుంచి ఏ ప్రాంతానికి విమాన సర్వీసులు మొదలుపెట్టిన 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని, ఇది చాలా సంతోషించ తగ్గ పరిణామమన్నారు. గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో రాజమండ్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.

ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ రాజమండ్రి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజలు ఎప్పటినుంచో తిరుపతికి ఒక విమాన సర్వీసు ఉండా లని కోరుకున్నారని, వారి కోరిక మేరకు తిరుపతికి ఈరోజు విమాన సర్వీసు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రోడ్లు రైలు మార్గాలతో పాటు ఇప్పుడు విమాన సర్వీసులు ప్రారంభించడం రాజమండ్రి ప్రాంత మరింత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాల నాటికి రాజమండ్రిని దేశంలోని అన్ని ప్రాంతాలతో అను సంధానించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీంతో రాజమండ్రిలో పర్యాటకర అభివృద్ధి చెందుతుందన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజమండ్రి నుంచి తిరుపతికి విమాన సర్వీసు..రాజమండ్రి ప్రాంత వాసుల చిరకా ల కోరిక. ఆ కోరికను కార్యరూపం దాల్చేలా చేసిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు. తిరుపతికి వెళ్లే విమానంలో మొదటి మూడునెలల పాటు మొదటి 35 మందికి రూ.1999, తరువాత 35 మందికి రూ.4000లకు విమాన సర్వీసు అందించడం చాలామందికి ఉపయోగం పడుతుందని తెలిపారు. విమాన చార్జీలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణ యం తీసుకున్నందుకు కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి నుంచి ఎయిర్ కనెక్టివిటీ పెరుగుదలకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేశ వ్యాప్తంగా విమాన సర్వీసుల ద్వారా వివిధ రాష్ట్రా లకు అనుసంధానిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజమండ్రి నుంచి తిరుపతికు బయలు దేరిన విమాన సర్వీసును జెండా ఊపి మంత్రి కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ కె.ఎన్.శ్రీకాంత్, అలయన్స్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మిథున్‌రెడ్డి కపట నాటకాలు సాగవు

- జైలు నుంచి విడుదలై నిస్సిగ్గుగా వ్యాఖ్యలా
- టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు లావు క్రిష్ణదేవరాయులు



అమరావతి(చైతన్యరథం): మద్యం కుంభకోణంలో అరెస్టయి జైలు నుంచి విడుదలైన మిథున్‌రెడ్డి..ఇంకా నిస్సిగ్గుగా మాట్లాడటం సిగ్గుచేటని టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు, ఎంపీ లావు క్రిష్ణదేవరాయులు మండిపడ్డారు. ఆయన కపట నాటకా లు సాగవని హితవుపలికారు. రాష్ట్రంలో ప్రజల జీవితాలను దెబ్బతీసిన మద్యం కుంభకోణం దేశవ్యాప్తంగా చర్చనీయాం శమైంది. ఈ కుంభకోణంలో వేలాది కుటుంబాలు దెబ్బతిన్నా యి. ముఖ్యంగా 30 వేల మహిళల తాళి బొట్లు తెగిపోవడం వంటి విషాదకర పరిణామాలు రాష్ట్ర చరిత్రలో మిగిలిపోయా యి. ఈ నేపథ్యంలో ప్రధాన నిందితుడిగా నిలిచిన మిథున్‌రెడ్డి జైలు నుంచి విడుదలైన తరువాత కూడా నిస్సిగ్గుగా వ్యాఖ్యలు చేయడం విచారకరమన్నారు. జగన్ ప్రభుత్వం కాలంలో జరి గిన రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణం గురించి యావత్ దేశం ఇప్పటికే తెలుసుకుంది. ఈ వ్యవహారంలో ప్రతి దశ లోనూ మిథున్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. మద్యం పాలసీ రూపకల్పన నుంచి సరఫరా ఆర్డర్లు మలచడం, కంపెనీల నుంచి లంచాలు వసూలు చేయడం, వాటిని తాడేపల్లి కేంద్రాని కి మళ్లించడం వంటి అంశాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా కొన్ని సంస్థలకు మాత్రమే ప్రత్యేక ఆర్డర్లు ఇవ్వడం, బంగారం-నగదు రూపంలో లాభాలు పొందడం, హవాలా నెట్‌వర్క్ ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం వంటి వి మద్యం కుంభకోణం తీవ్రతకు నిదర్శనం. ఈ వ్యవహారంలో అదాన్ డిస్టిలరీస్ వంటి సంస్థలతో సంబంధం కూడా ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ప్రజల రక్తం- చెమటతో వచ్చిన సొమ్మును కుంభ కోణాల ద్వారా దోచుకోవడమే కాకుండా విషపూరిత మద్యం విక్రయించి బలహీన వర్గాలను దెబ్బతీసిన చరిత్ర మిథున్ రెడ్డి ది. ప్రజల నుంచి సానుభూతి పొందేందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు

- కుటుంబానికి రూ.10 వేల వరకు ఆదా
- మరింత లాభసాటిగా మారనున్న వ్యవసాయం
- ప్రజా ప్రభుత్వం కోరుకున్నది ఇదే
- గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



ఏలూరు/ఆగిరిపల్లి(చైతన్యరథం): జీఎస్టీ తగ్గింపుతో వ్యవసా య రంగంలో చేకూరిన ప్రయోజనాన్ని అవగాహన కల్పించేం దుకు ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం అడవినెక్కలం బుడ్డగూ డెం కాలనీలో 70 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. మంత్రి కొలు సు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ర్యాలీని ప్రారంభిం చారు. అదే ట్రాక్టరుపై కూర్చుని రైతులకు, ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ ర్యాలీ గ్రామ సచివాలయం వరకు చేరింది. అనంతరం సచివాలయం వద్ద జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజ నాలపై ట్రాక్టర్లు, వ్యవసాయ వివిధ రకాలు పరికరాలు, ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కలిగించేందుకు పెద్దఎత్తున ట్రాక్టర్ల ర్యాలీని, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. గత నెల సెప్టెంబరు 22 నుంచి కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చాయని, భారత ప్రధాని ఆగస్టు 15న ఎర్రకోట నుంచి జీఎస్టీ ఫలాలను ప్రకటించడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని అన్నా రు. అప్పటికి తలసరి ఆదాయం రూ.52 లక్షలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ దిశగా ప్రణాళికలు, ప్రజా పాలన చేస్తున్నారని అన్నారు. అప్పుడు చంద్రబాబు విజన్ 2020 అంటే కొంతమంది హేళన చేశారని, ఇదే స్ఫూర్తి గొప్ప మలుపు తిప్ప బోతుందని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగ దారులకు చేకూరుతున్న ప్రయోజనాలను తెలియచెప్పేం దుకు దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారాన్ని దేశ వ్యాప్తంగా నెలరోజులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలు రైతాంగానికి భారీ ప్రయోగాన్ని చేకూర్చేందుకు ఆలోచన చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అమలు చేసేందుకు వ్యవ సాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పని ముట్లపై 18 శాతం, 12 శాతం స్లాబులను సవరిస్తూ ఒకే ఒక్క స్లాబ్‌గా ఐదు శాతం జీఎస్టీకి తగ్గించడం జరిగిందన్నారు. కొన్నిం టికి జీరో శాతం జీఎస్టీకి పరిమితం చేయడం శు భపరిణామమని వివరించారు. దేశం, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం ఆలో చన చేస్తూ మంచి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

నెలరోజుల ప్రచారం

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో రైతులు, ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ధరలు తగ్గి కుటుంబానికి మరికొంత ఆదాయం పెరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్లు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ప్రజలకు ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు 3 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదా అవుతుందని ఇది శుభపరి ణామమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ జెడి షేక్ హబీబ్ బాషా, జెడ్పీ సీఈవో ఎం.శ్రీహరి, ఎంపీడీవో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

### రాష్ట్ర ప్రజానీకానికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): విజయదశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... విజయదశమి అనేది సత్యం, ధర్మం, న్యాయం చెడుపై సాధించే విజయానికి ప్రతీక. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, సుభిక్షం నింపాలని మనసారా కోరుకుంటున్నాను. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమానికి ప్రధాన ప్రాధాన్యం ఇస్తూ, పంటలకు మద్దతు ధరలు కల్పించడం, రాయితీలు ఇవ్వడం, సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, విద్యుత్‌ను సమృద్ధిగా అందించడం ద్వారా రైతుల ముఖాల్లో చిరునవ్వులు తెప్పించగలిగాం. రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యం. గడచిన కొద్ది నెలల్లోనే రైతు బంధువులందరికీ స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ విజయదశమి సందర్భంలో రైతాంగం మరింత బలపడాలని, వారి శ్రమతో ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా మారాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.

# పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కళా



చీపురుపల్లి (చైతన్యరథం): అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నది సీఎం చంద్రబాబు నాయుడేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూటమి నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరకముడిదాం మండలం, గర్భాం, ఇప్పలవలస తదితర గ్రామాల్లో ఆయన కిడ్నీ వ్యాధి బాధితులకు, దివ్యాంగులకు, వృద్ధులకు పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేసిన... మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పథకంలో వృద్ధులకు భర్త చనిపోయిన వితంతు మహిళలకు, దివ్యాంగులకు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మొదటి తేదీనే లబ్ధిదారులు ఇంటి వద్ద ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి, ఒకటవ తేదీ సెలవు రోజు వచ్చినట్లయితే దానికి ముందు రోజే ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారని బుధవారం ఉదయం గొల్ల వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని లబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి నాలుగు వేల రూపాయలు, 6,000 రూపాయలు, 15,000 రూపాయలు పంపిణీ చేశారని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు యాదవ సంక్షేమ సంఘం నాయకులు బోడి వెంకట్రావు తెలియజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి నాగ జగదీష్ మాట్లాడుతూ... పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి నెల 2734 కోట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసి లబ్ధిదారులకు ప్రతి నెల ఒకటవ తేదీనే అందే విధంగా ఏర్పాటు చేశారని, ఈ 16 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 వేల కోట్లు బడుగు బలహీనవర్గాల హరిజన గిరిజనులు కోసం కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా పేదల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని నాగ జగదీష్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గించి సామాన్య మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం డబుల్ ఇంజిన్ సర్కార్ ఉండడంవల్ల కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేస్తున్నారని, పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు ఈ సంవత్సరంలో అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, కూటమి ప్రభుత్వం మీ అందరికీ అండగా ఉంటుందని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పిలి జగన్, మొల్లి అప్పారావు వాయుబోయిన కోటి కొల్లూరి నూకరాజు కోన అప్పారావు కుప్పిలి నాగరాజు యం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రతి అర్హుడికి పింఛన్ అందించడమే లక్ష్యం

### • పెన్షన్ పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం కూర్మరాజుపేట గ్రామంలో గిరిజన సంక్షేమ, మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఎన్టీఆర్ పెన్షన్ పథకం అమలుపై పర్యటించి, అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. వృద్ధులు, విధవలు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఎన్టీఆర్ పెన్షన్ పథకం లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమాన్ని అర్హుల తలుపు వద్దకు చేర్చడమే మా బాధ్యత” అని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. అదే సందర్భంలో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న నాలుగు కుటుంబాలకు మొత్తం రూ.4,57,768 విలువైన చెక్కులను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అందజేశారు. సాలూరు టౌన్ 25వ వార్డుకి చెందిన నల్ల వంశీ కృష్ణకి రూ.57,525,1 4వ వార్డుకి చెందిన మర్రపు మోహనరావుకి రూ.80,044, మెంటాడ మండలం ఇప్పలవలసకి చెందిన మజ్జి కన్నంనాయుడుకి రూ.1,35,000, మక్కువ మండలం శంబర్ గ్రామానికి చెందిన బలగ మౌనిక్యాకి రూ.1,85,199 చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆర్థిక సహాయం అందినందుకు లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. “ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఈ మద్దతు జీవితాంతం మర్చిపోలేం,” అంటూ వారు భావోద్వేగంగా స్పందించారు. ప్రజల కోసం ప్రతి క్షణం పని చేస్తున్న ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతతో ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ మద్దతుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# రాష్ట్రంలో మళ్లీ భారీ వర్షాలు... అప్రమత్తంగా ఉండాలని సూచన



విశాఖపట్నం (చైతన్యరథం): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ బుధవారం వెల్లడించారు. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని చెప్పారు. ఇది ప్రస్తుతానికి విశాఖపట్నానికి 400 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి 420 కిలోమీటర్లు, పారాదీప్‌కి 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని స్పష్టం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున అంటే.. అక్టోబర్ 3వ తేదీన ఇది గోపాల్‌పూర్- పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వివరించారు. దీని ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. అలాగే దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాయలసీమలో సైతం విస్తారంగా వర్షాలు పడతాయని వివరించారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. సముద్రంలో వేటకు వెళ్లొద్దంటూ ఈ సందర్భంగా మత్స్యకారులను హెచ్చరించారు. అలాగే కోస్తాలో బుధవారం నాడు విశాఖ, విజయనగరం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, కాకినాడ తదితర జిల్లాల్లో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఇక గురువారం ఉత్తర కోస్తాజిల్లాల్లో ఒకటి రెండుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు.

# జీతాలు పెంపుపై ఎమ్మెల్యే విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలిపిన ఇంజనీరింగ్ ఔట్సోర్సింగ్ వర్కర్లు



విజయనగరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ శాఖలోని ఔట్‌సోర్సింగ్ నాన్-పీహెచ్ వర్కర్ల జీతాలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఔట్‌సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులకు రూ.3,500 చొప్పున వేతనం పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలుకాని కారణంగా గత నాలుగు సంవత్సరాల నుంచి మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఇంజనీర్ కార్మికులు చేస్తున్న పోరాట ఫలితంగా నేటికీ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 15 నెలలలో భారీ సమస్యలకు పరిష్కారం దొరికినందుకుగాను ఎమ్మెల్యే విజయ్ చంద్రకి కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

# బాబు ష్యూరిటీ - జాబు గ్యారెంటీ నినాదాన్ని నిజం చేశాం

రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఎన్నికల్లో హామీ ఇస్తూ - బాబు ష్యూరిటీ - జాబు గ్యారెంటీ అని ఇచ్చిన హామీ మేరకు దాన్ని నిజం చేయడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించి నగరంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా నియమితులైన 58 మంది ఉపాధ్యాయులను బుధవారం ఆయన ఎస్‌కెవీటీ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో కలుసుకుని అభినందించారు. వారందరికీ ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబుతో కలిసి ఆయన జ్ఞాపికగా పార్కర్ పెన్నులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ “సీఎంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్పైనే పెట్టారని గుర్తు చేశారు. అవినీతిలేకుండా పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. పదిహేనేళ్లలో 14 సార్లు డీఎస్సీని పెట్టడం జరిగిందని, 1,96,619 ఉద్యోగాలిచ్చామని, ఇకపైనా ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుందన్నారు. ఈ విషయంలో నిరుద్యోగులు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. పేదరికంలేని సమాజం చూడాలనేది తమ కూటమి లక్ష్యంమని, పేదరికంలేని సమాజాన్ని చూడాలంటే అది విద్యతోనే సాధ్యమన్నారు. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరని, ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారని, అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

# గోదావరికి భారీ వరద ప్రవాహం... వరద గుప్పిట్లో లంక గ్రామాలు

**● 13.6 అడుగులకు చేరిన నీటి మట్టం... 12.61 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గోదావరికి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. అఖండ గోదావరి తీరం వరద గుప్పిట్లో ఉంది. ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 13.6 అడుగులకు చేరింది. దీంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. 12.61లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మహారాష్ట్ర, తెలంగాణతో పాటు దండకారణ్యం, పరిసర ప్రాంతాల్లోని ఉప నదులన్నీ ఉప్పొంగి ప్రవహించడంతో ఆ వరదనీరు గోదావరిలోకి చేరుతోంది. ఉభయ గోదావరి జిల్లాల్లోని లంకగ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

**గోదావరికి భారీగా వరద... ముంపులో పలు లంక గ్రామాలు**

గోదావరికి భారీగా వరద పెరగడంతో డాక్టర్ బీఆర్



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నదీ పాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు లంకగ్రామాలు వరద ముంపులో ఉన్నాయి. మామిడికుదురు మండలం వైనతేయ నదిలో నీటిమట్టం పెరగడంతో పాసర్లపూడి కరకట్ట దిగువన ఉన్న అప్పనపల్లి కాజ్వే నీట మునిగింది. దీంతో మూడు లంక గ్రామాలకు రాకపోకలు సాగించే స్థానికులు సహా స్థానిక బాలాజీస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొర్లగుంట మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గం ఇరుకుగా ఉండటంతో అక్కడ వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అప్పనపల్లి ఆలయ స్నాన ఘట్టాల వద్దకు వరదనీరు పోటెత్తింది. పాసర్లపూడి బాడవలోని పడవ విహార కేంద్రం చుట్టూ వరదనీరు చేరింది. లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు.

# విజయవాడ ఉత్సవ్... వన్ సిటీ... వన్ సెలబ్రేషన్

**● దీపావళి వరకు కొనసాగనున్న వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ విజయవాడ ఉత్సవ్**




విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ" సారథ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్" నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు 10వ రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండువగా సాగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు ఏపీ సామాజిక సాంస్కృతిక కార్పొరేషన్ చైర్మన్ తేజస్వి పొడపాటి, రఘు, ఏపీ నాటక రంగ అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాల కోటయ్య, సాయి, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏపీ ప్రభుత్వం కళాకారులకు, కళా రంగానికి ప్రాధాన్యత నిస్తుందని, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నాయకులంతా కళల పట్ల కళారంగ అభివృధికి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో కళారంగం నిర్వీర్యం అయ్యిందని, కళాకారులను విస్మరించడం జరిగిందన్నారు. ఆహ్లాదం, ఆనందం, ఆధ్యాత్మిక మేళవింపుతో విజయవాడ ఉత్సవ్ కొనసాగుతుందని చెప్పారు. ఇటువంటి విజయవాడ ఉత్సవ్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి కళాకారులను ప్రోత్సహించే విజయవాడ ఉత్సవ్ ముగింపు దశకు చేరుకోవడం బాధ కలిగించినప్పటికీ, భక్తుల కోసం ప్రభుత్వం గొల్లపూడి విజయవాడ ఉత్సవ్‌ను దీపావళి వరకు కొనసాగిస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షించాల్సిన విషయం అన్నారు.దీపావళి వరకు గొల్లపూడి ఉత్సవ్ కొనసాగనుందనీ అన్నారు. నభూతో నభవిష్యత్ అన్న రీతిలో విజయవాడ ఉత్సవ్ కొనసాగుతోందన్నారు. అద్భుత కళ రూపాలు, ఆద్యంతం అలరిస్తూ సాగిన ఉత్సవ్‌ను ప్రతి పర్వదినానికి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని చెప్పారు. రేపు సీఎం విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన బోతున్నారనీ, వరల్డ్ కార్నివాల్ జరగబోతుందన్నారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఆరోగ్య పరిస్థితి మెరుగు పడితే కార్నివాల్‌లో పాల్గొంటారని చెప్పారు..విజయవాడ ఖ్యాతిని దశ దిశలా చాటేలా అద్భుతంగా సాగుతున్న వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్" జరుగుతుందని, నభూతో నభవిష్యత్ అన్న రీతిలో ప్రతి పండుగకు జరగనున్న ఉత్సవ్ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని చెప్పారు.

# ఇది అభివృద్ధి శకం... అన్ని ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాం

**●గుంటూరు డీఎస్ నగర్‌లో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అభివృద్ధి శకం ఆరంభమైందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక డీఎస్ నగర్‌లో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ఐదేళ్లలో ఈ ప్రాంతాలకు రావాలంటే కనీసం ఆటోవాలాలు కూడా భయపడే పరిస్థితి ఉండేదని, రోడ్లు అధ్వానంగా మారాయని పేర్కొన్నారు. గుంతలు కూడా పూడ్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో చాకలి గుంట అభివృద్ధి చేపట్టామని, నల్లచెరువు వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎస్టీ కాలనీలో రోడ్లు నిర్మించామని, నిర్మల్ కాలనీలో డ్రెయిన్ విస్తరణ చేపట్టామని తెలిపారు. పీకలవాగు అవుట్ ఫాల్‌కు సంబంధించిన పనులు త్వరలోనే చేపడతామని చెప్పారు. కబాడీగూడెంలో స్ట్రోమ్ డ్రెయిన్లను పునర్మిస్తామన్నారు. ప్రాంతాల వారీగా ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేములు జ్యోతి, మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య, జాగర్లమూడి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ చల్లా ఆంజనేయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు వహీద్, మహమ్మదా, కలాం, బాజీ, వంగర ఏడుకొండలు, ముసలయ్య, రవి, నాగేశ్వరరావు, వేములు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల



నిడదవోలు (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ బుధవారం విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిడదవోలు పట్టణం తిరుగూడెంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా చేయాల్సిన కార్యక్రమాలను చేసేందుకు కృషి చేస్తామన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు అందించవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం పింఛన్లను పంపిణీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, తదితరులు ఉన్నారు.

# దాత సహకారంతో రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా





పామర్రు (చైతన్యరథం): జిల్లాలోని మొవ్వ మండలం పెదసనగల్లు అయ్యాంకి రహదారి అభివృద్ధి పనులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం ప్రారంభించారు. కృష్ణా జిల్లా టీడీపీ కార్యదర్శి నన్నపనేని వీరేంద్ర సమకూర్చిన సొంత నిధులు రూ.10 లక్షలతో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... దాత వీరేంద్రను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల్లో ప్రజలు కూడా భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానస పుత్రిక పీ 4 కార్యరూపం దాలిస్తే ఎలా ఉంటుందో నేటి కార్యక్రమం ద్వారా చూస్తున్నామన్నారు. నిధుల కొరత కారణంగా అన్ని ప్రాంతాల్లో రోడ్లు వేయలేకపోతున్నామని చెప్పారు. వీరేంద్ర లాంటి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి ప్రజల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమని కొనియాడారు. మంచి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మంచి చేయడం కోసం దాతలు ముందడుగు వేయాలని ఎమ్మెల్యే కుమార్ రాజా పిలుపునిచ్చారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి : మంత్రి



చీరాల (చైతన్యరథం): పర్చూరు మండలం నూతలపాడులో పొదుపుసంఘాల మహిళలకు మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రూ.2.50 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీచేశారు. 1.70 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మెగా డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అదే గ్రామంలో రూ.3.50 కోట్ల రూపాయలతో నిర్మించిన టి.టి.డి కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి మహిళను ఆర్థికంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

తాళ్లపూడి (చైతన్యరథం): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండలంలోని మలకపల్లిలో సుమారు రూ.40 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం 'సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు నగదును అందజేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు పన్నులు అధికంగా ఉన్నాయని, వారు ఇబ్బందులు పడుతుండటంతో ఎన్డీఏ కూటమి జీఎస్టీ రేట్లను తగ్గించిందన్నారు. పలు రకాల వస్తువులపై తగ్గిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అనంతరం పశువులకు నీడనిచ్చేలా గోకులాలను నిర్మిస్తున్నామని తెలిపారు. త్వరలో ఇళ్లస్థలాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. స్థానికులు మురుగు కాలువలను నిర్మించాలని, కొత్త ఇళ్లు మంజూరు చేయాలని పలువురు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాపాక రాజేశ్వరి, ద్విసభ్య కమిటీ సభ్యుడు సుబ్బారాయచౌదరి, ఏఎంసీ చైర్మన్ శ్రీరామ్ చౌదరి, మాజీ సర్పంచి మద్దిపాటి ప్రకాశం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికి ఆదర్శం బసవ రామ తారకం

- ఓర్పు సహనం కలిగిన మాతృ మూర్తి
- ఆమె లేకున్నా ఆమె పేరుతో చేస్తున్న సేవలు అజరామరం
- రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి



పామర్రు (చైతన్యరథం): విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు సతీమణి బసవ రామ తారకం 41వ వర్ధంతి కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా మండల కేంద్రమైన తోట్లవల్లూరు లైన్స్ క్లబ్ వద్ద రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ బసవరామ తారకం గార్ల చిత్రపటానికి గురుమూర్తి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లైన్స్ క్లబ్‌లో నిత్య అన్నదాన కార్యక్రమంలో బసవరామ తారకం వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులు వికలాంగులకు మరియు పారిశుధ్య కార్మికులకు 100 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ... ఎన్టీఆర్ జీవిత భాగస్వామి అయిన బసవరామతారకం సతీమణిగా కుటుంబ బాధ్యతలను నెరవేర్చటంలో ఎంతో ఓర్పుతోను, సహనంతోను మాతృమూర్తి పాత్రను తనశక్తి వంచన లేకుండా నిర్వహించారని ఆయన చెప్పారు. ఎన్టీఆర్ సినీ రంగంలోనూ రాజకీయ రంగంలోనూ నిత్యం బిజీగా ఉన్నప్పటికీ ఆయన లేని లోటును తమ పిల్లలకు తెలియకుండా, తమ 12 మంది సంతానాన్ని పెంచి పెద్ద చేశారని, అదేవిధంగా తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ అనేక సంవత్సరాలుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ తమ పిల్లల్లో ఎవరు కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో గాని పార్టీ కార్యక్రమాల్లో గాని ఎలాంటి చెడ్డ పేరు తీసుకురాకుండా, మంచి పౌరులుగా సమాజంలో గుర్తింపు పొందారని చెప్పారు. అలాంటి మాతృమూర్తి బసవరామ తారకం చనిపోయి నేటికీ 41 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అలాంటి మహోన్నత మాతృ మూర్తిని గుర్తు చేసుకోవడం తమకెంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమం దసరా ఉత్సవాల సమయంలో స్త్రీల త్యాగాలను వారి యొక్క ఔన్నత్యాలను గుర్తు చేసుకోవడం ఎంతో గొప్ప కార్యక్రమంగా గురుమూర్తి అభివర్ణించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు తటుకూరి రమణ మాట్లాడుతూ ఎన్టీఆర్ భాగస్వామిగా తన సహ ధర్మచారిణిగా బసవరామ తారకం చేసినటువంటి త్యాగాలను ఓర్పు సహనాలను నేటి మహిళలు ఆదర్శంగా తీసుకుని తమ సంతానాన్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరు రాంబాబు ఎం ఎం దౌల, దొక్కు నాగయ్య గోరిపర్తి శ్రీనివాసరావు నీలాపు సురేంద్ర వీరంకి కృష్ణ మంచాల వెంకటేశ్వరరావు వల్లూ రమేష్ తుమాటి సుధాకర్ గురజాల లక్ష్మీనారాయణ మణికంఠ దొక్కు శివ గోలి వెంకటేశ్వరరావు, తెలుగు చింతా లు (నాని)తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సవరించడం వల్ల పేదలకు మేలు

●కేసరపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జీఎస్టి పన్ను తగ్గించడం ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ప్రతినెలా రూ.15 వందల రూపాయల వరకు ఆదావుతుందన్నారు. గడిచిన మూడు నాలుగు రోజుల్లో తాను పలు దుకాణాలలో విక్రయాలను పరిశీలించి కొనుగోలు దారులు, విక్రయదారులతో మాట్లాడగా పన్ను తగ్గింపు వల్ల వస్తువులు రేట్లు తగ్గినట్లు చెప్పారన్నారు. సరుకుల ధరలు తగ్గటం వల్ల కొనుగోళ్ళు పెరిగాయని తద్వారా వ్యాపారం పెరిగినట్లు తెలిసిందన్నారు. గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకుగాను కేసరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కాఫీ షాప్ ను ప్రారంభించినట్లు వెంకట్రావ్ వివరించారు. గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. క్రికెట్ బాక్సు ఏర్పాటు ద్వారా గ్రామాల్లో యువకులకు క్రికెట్ ఆడుకునేందుకు వీలు కలుగుతుందని ఇదే సమయంలో పంచాయతీ ఆదాయం వస్తుంది అన్నారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలో కొందరు అధికారులు సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం వహిస్తున్నారని అలసత్వాన్ని వీడాలని యార్లగడ్డ హెచ్చరించారు.

## జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలకు అందితేనే పాలకుల నిర్ణయాలకు సార్థకత

●పట్టణంలో నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్‌లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు




చిలకలూరిపేట (చైతన్యరథం): జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు ప్రజలకు అంది, వారు సంతోషంగా ఉన్నప్పుడే పాలకుల నిర్ణయాలకు సార్థకత చేకూరుతుందని, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక సదాశయంతో అమలుచేస్తున్న జీఎస్టీ శ్లాబుల తగ్గింపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన పట్టణంలోని మెయిర్ రోడ్‌లో కొట్ల బజార్‌లో నిర్వహించిన జీఎస్టీ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. స్వయంగా పలు దుకాణాలకు వెళ్లిన ప్రత్తిపాటి, జీఎస్టీ శ్లాబుల తగ్గింపుపై వ్యాపారులతో మాట్లాడి, ప్రజలకు సంస్కరణల ఫలాలు అందుతున్నాయా లేదా అనేది తెలుసుకున్నారు. వినియోగదారుల అభిప్రాయాలు తెలుసుకుని, ఏ ఏ వస్తువులపై ఎంత మేర జీఎస్టీ తగ్గిందనే వివరాలు వారికి తెలియచేశారు. అనంతరం నాదెండ్ల మండలం సాతులూరులో వ్యవసాయశాఖ సిబ్బందితో కలిసి జీఎస్టీ రాయితీపై కొన్న డ్రోన్ను, ట్రాక్టర్ను ప్రారంభించి, లబ్ధిదారులకు అందచేశారు. తర్వాత గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ.15వేల వరకు ఆదా..**

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సదుద్దేశంతో అమలు చేస్తున్న జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు ప్రజలకు అందినప్పుడే పాలకుల నిర్ణయాలకు సార్థకత, విలువ ఉంటుందని, ఈ వాస్తవాన్ని వ్యాపార వర్గాలు గ్రహించి ప్రజలకు మేలు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ.15వేల వరకు లబ్ధికలిగిందని దాని వల్ల ప్రజలకు ఎనలేని ప్రయోజనం చేకూరిందని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జీఎస్టీ సంస్కరణల వల్ల రాష్ట్ర ఖజానాకు జమ అయ్యే ఆదాయం కంటే ప్రజల సంతోషానికే విలువ ఇచ్చారని, దానిలో భాగంగానే రూ.8వేల కోట్ల ఆదాయాన్ని ప్రజలకే అందించాలని నిర్ణయించారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

**జీఎస్టీ ఫలితాలపై వ్యాపారులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి**

వ్యాపార, వాణిజ్య వర్గాలు జీఎస్టీ సంస్కరణలపై విధిగా ప్రజలకు అవగాహన కల్పించాలని, అప్పుడే వారికి కలిగే లబ్ది ఏమిటనేది ప్రజలు గ్రహిస్తారని చెప్పారు. అందరికీ అర్థమయ్యేలా వస్తువుల వారీగా తగ్గింపు వివరాలను విధిగా దుకాణాల లోపల, బయటా ప్రదర్శించాలని ప్రత్తిపాటి సూచించారు. తమకు లబ్ది కలుగుతుందని తెలిసినప్పుడే ప్రజలు కొనుగోళ్లపై ఆసక్తి చూపుతారన్నారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు వ్యాపార వర్గాలు, ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ జీఎస్టీ సంస్కరణలపై వారిని చైతన్యం చేసి జీఎస్టీ ఉత్సవ్‌ను జయప్రదం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు. పండుగ వేళల్లో ప్రజలు అమితంగా కొనుగోళ్లకు ఇష్టపడతారని, రాయితీలు, ప్రోత్సాహకాలు వారికి వివరించి, రాష్ట్ర ఆదాయ పెంపులో అధికారులతో పాటు, వ్యాపారులు భాగస్వాములు కావాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలో జరిగిన జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమానంతరం ప్రత్తిపాటి నేరుగా కొన్ని వస్త్ర, ఫ్యాన్సీ, స్టేషనరీ దుకాణాలకు వెళ్లి జీఎస్టీ శ్లాబుల తగ్గింపుపై వ్యాపారులు, వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా నాదెండ్ల మండలం సాతులూరులో పర్యటించిన ప్రత్తిపాటి.. పింఛన్లు అందించిన అనంతరం అధికారులు ఏర్పాటుచేసిన జీఎస్టీ ఉత్సవ్ అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

## ప్రపంచంలోనే భవిష్యత్ యోగా కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

● జాతీయ యోగాసన ఛాంపియన్ షిప్ పోటీల ముగింపు వేడుకల్లో పాల్గొన్న జీవీ



వినుకొండ (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో భవిష్యత్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రపంచ యోగా కేంద్రంగా నిలుస్తుందన్నారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనే యులు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా అని, దానిని ఆంధ్రప్రదేశ్‌లో అన్ని విధాలుగా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యం, ఆనందంతో ముందుకు సాగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. విజయవాడలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆరో జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్ షిప్ పోటీల ముగింపు వేడుకల కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ ఒకటి వరకు 4రోజులపాటు ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 1500 మందికి పైగా క్రీడాకారులు, క్రీడాధికారులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడి న చీఫ్‌విప్ జీవీ ఈ కార్యక్రమం జరగడం, పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. యోగాతో పాటు న్యూమరాలజీ, ఆస్ట్రాలజీ, ఆయుర్వేదం వంటి ఎన్నో విలువైన కానుకల్ని భారత్ ప్రపంచా నికి అందించిందన్నారు. డిప్రెషన్ నుంచి బయటపడడం సంతోషం, ఆరోగ్యంగా ఉండడానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని, అందుకే ప్రధానమంత్రి మోదీ యోగా పాఠశాల స్థాయికి కూడా చేరుకోవాలని ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు యోగా సాధన చేసిన ఆ ఫలాలు పొందాలి, ఎన్నో విజయాలు సాధించాలన్న ప్రధానమంత్రి ఆశయాన్ని ఈ కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు దగ్గర చేస్తున్నాయన్నారు విద్యాశాఖమంత్రిగా నారా లోకేష్ పాఠశాలల్లో యోగాను ప్రవేశ పెడుతున్నారని, యువకులకు యోగా శిక్షణ ఇచ్చివిద్యార్థుల్ని తర్ఫీదునిచ్చేలా నియమించడం ద్వారా రేపటి పౌరుల భవిష్యత్ తీర్చిదిద్దుతున్నాగరన్నారు.

## వరద ప్రభావిత బాధితులను ఆదుకోవాలి : నక్కా ఆనందబాబు



కొల్లూరు (చైతన్యరథం): కృష్ణా నది వరదల ప్రభావంతో కొల్లూరు మండలంలోని పలు గ్రామాలు తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో, పరిస్థితిని సమీక్షించేందుకు బుధవారం కొల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన్నగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు కలిసి దోనేపూడి కరకట్ట వెంబడి వరద ముంపు గురైన పంట పొలాలను పరిశీలించారు. పరిస్థితులను ప్రత్యక్షంగా అవగాహన చేసుకుని, రైతులు మరియు బాధిత ప్రజల సమస్యలను విన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రత కోసం రక్షణ చర్యలను బలోపేతం చేయాలని, బాధిత కుటుంబాలకు అవసరమైన సదుపాయాలు, ఆహారం, వైద్య సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# పింఛన్ల పంపిణీలో దేశానికే మార్గదర్శి ఏపీ

**సీఎం చంద్రబాబు విజన్‌తో అభివృద్ధిలో రాష్ట్రానికి, సంక్షేమంలో పేదవారికి భరోసా : సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బీద రవిచంద్ర**



దర్శిలో పింఛన్ పంపిణీ చేస్తున్న ఏపీటీడీసీ చైర్మన్





కందుకూరులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

సర్వేపల్లి, (చైతన్యరథం): సంక్షేమ పాలనలో, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పింఛన్ల పంపిణీలో ఏపీ దేశంలోనే నెంబర్ ఒన్‌గా నిలిచిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం వెంకటాచలం మండలం, ఎర్రగుంట, ఇడిమేపల్లి, గూడూరు మండలంలోని సౌత్ ఆములూరు గ్రామాల్లో లబ్ధిదారులకు నేరుగా పింఛన్ల పంపిణీ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ "ఇది దేశంలోనే ఒక చరిత్ర. పింఛన్ల విషయంలో ఏపీ పెట్టే ఖర్చు ఇతర రాష్ట్రాలకు మించినది. ఇది సంక్షేమ పథకాలకు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం," అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఏకంగా రూ.32,143 కోట్లతో పింఛన్లను అందజేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా జీవన వ్యయాన్ని తగ్గించేలా ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు గణనీయమైన ఉపశమనాన్ని తీసుకొచ్చాయన్నారు. మందులపై 12 శాతం జీఎస్టీ పూర్తిగా తొలగించడంతో ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కిరాణా సరుకులపై జీఎస్టీ 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందన్నారు. దుస్తులు, పాదరక్షలపై 7శాతం తగ్గింపు లభించిందన్నారు. ఆరోగ్యబీమాల విషయంలో 18 జీఎస్టీ పూర్తిగా ఉపసంహరించారన్నారు. ఈ మార్పుల వల్ల ట్రాక్టర్లపై రూ.70 వేలు, చిన్న కార్లపై రూ.1 లక్ష వరకూ ధరలు తగ్గాయన్నారు. టీవీలు, ఏసీలపై రూ.3 వేల వరకూ తగ్గింపు, మోటార్ సైకిళు ,, స్కూటర్లపై రూ.8 వేల వరకూ ధరలు తగ్గింపు జరిగిందన్నారు. ఫలితంగా ప్రతి కుటుంబానికి నెలకు కనీసం రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు ఆదా జరిగిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వంపై సోమిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు అవినీతితో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన నాయకులు, ఇప్పుడు నీతి ప్రసంగాలు చేయడం దౌర్భాగ్యమన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ, లేఅవుట్ల అభివృద్ధి, ఇళ్ల నిర్మాణాల విషయంలో కోట్లాది రూపాయల దోపిడీ జరిగినదని ఆరోపించారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరూ ఐదారు ప్లాట్లకు పొజిషన్ సర్టిఫికెట్లు తీసుకొని వాటిని అమ్మేసుకున్నారని చెప్పారు. చిట్టేపల్లి తిప్పలో గ్రావెల్ అక్రమ విక్రయాలు, వేల కోట్ల రూపాయల దోపిడీ వంటి అంశాలపై ప్రజలు విస్మయంతో చూస్తున్నారని అన్నారు. "సర్వేపల్లిలో చేసిన దోపిడీపై ఒక పుస్తకం రాసినా చాలదు" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 204 రోజులపాటు కనిపించని వ్యక్తి ఇప్పుడు మాపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరమన్నారు. "నోరు అదుపులో పెట్టుకుంటే గౌరవంగా ఉంటుంది. కారుకూతలతో కాలక్షేపం చేస్తే, మేమూ మాట్లాడటానికి వెనకపడే వాళ్లం కాదని గుర్తుంచుకోవాలి" అని హెచ్చరించారు.



## కూటమి ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమం

### ఎమ్మెల్యే ముత్తుముల వెల్లడి

గిద్దలూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం – సంతోషం అందుతుందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, గణేష్ నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణి చేశారు. 106 సంవత్సరాల వయస్సు కలిగిన అవ్వను కలిసి పెన్షన్ నగదును అందచేశారు. అదే విధంగా వృద్ధులకు, దివ్యాంగులకు, పెన్షన్ నగదును అందచేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. జీఎస్టీ తగ్గడంతో కుటుంబ అవసర వస్తువుల ధరలు కూడా తగ్గాయని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళ లాగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, బీజేపీ నాయకులు జేవి నారాయణ, స్థానిక నాయకులు షేక్ జాఫర్, షేక్ అహ్మద్ బాష, తోట శేషగిరిరావు, కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర యాదవ్ మరియు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ మంగమూరు రోడ్డు గాంధీ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు.



## యర్రగొండపాలెంలో పింఛన్ల పంపిణీ

యర్రగొండపాలెం, (చైతన్యరథం): నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ఆదేశాల మేరకు త్రిపురాంతకం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల నాసర్ రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ కొల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాయం వెంకటేశ్వర్ రెడ్డి, కొల్లి వెంకటనారాయణరెడ్డి, నడిగడ్డ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్‌లను అందజేశారు.

### కలిగిరిలో...

ఉదయగిరి, (చైతన్యరథం): కలిగిరి మండలం చిన్న అన్నలూరు పంచాయతీ తోగురువారిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. అదే గ్రామంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సూపర్ జీఎస్టీ సంస్కరణలు దేశవ్యాప్తంగా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చుతున్నాయని తెలిపారు.



## మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఉపాధ్యాయ నియామకాలపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**




కోవూరు, (చైతన్యరథం): మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికలకు ముందు యిచ్చిన హామీని ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టగానే నెరవేర్చి

మాట నిలబెట్టుకున్నారన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 66 మందిని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తో కలిసి ఆమె ఘనంగా సన్మానించారు. కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల 941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందారన్నారు. కేవలం 150 రోజులలోనే డీఎస్సీ ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అభినందించారు. 1994 నుంచి 2025 వరకు గత 31సంవత్సరాల్లో 14 డీఎస్సీలను ప్రకటించడం ద్వారా 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. అయిదేళ్ల పాలనలో గత ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీచేయలేదన్నారు. డీఎస్సీపై చిత్తశుద్ధితో ఉన్న మంత్రి లోకేష్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ విజయవంతంగా ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయ్యేలా చేశారన్నారు.



టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో కామాటి వీధి హెూమియోపతి ఆస్పత్రి సమీపంలో ఉన్న ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ అండ్ పొలిటికల్ టీం పర్యవేక్షణలో మెష్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

# అభివృద్ధి పనుల అమలులో అలసత్వాన్ని సహించేది లేదు

## అధికారులకు మంత్రి సవిత హెచ్చరిక



పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చాలకూరు, కొగిర చెరువు నుంచి ఫీడర్ ఛానల్ ఏర్పాటు గురించి చర్చించారు. మైనర్ ఇరిగేషన్ ద్వారా మంజూరైన ఇరిగేషన్ పనులు గురించి చర్చించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించి నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఆర్వో ప్లాంట్ల నిర్వహణ గురించి చర్చించారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా ట్యాంకులను సకాలంలో శుభ్రపరిచి ప్రజలకు వ్యాధి బారిన పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి పెనుకొండలోని జాతీయ రహదారి పక్కన నగర వనం పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పెనుకొండ కొండపై చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జీఎస్టీ సంస్కరణలతో రూ. వేల కోట్ల ఆదా

## రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడి

రాయదుర్గం, (చైతన్యరథం): జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు వేల కోట్ల రూపాయల సొమ్ము ఆదా అవుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలోని శ్రీనివాస వీడియో హౌసు, హెూండా షోరూమ్ లను బుధవారం ఆయన పరిశీలించారు. జీఎస్టీ స్లాబ్ కుదింపు అనంతరం వస్తువుల ధరలు ఏ మేరకు తగ్గాయో సంబంధిత నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలితాలు దిగువ, మధ్య దిగువ తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనంగా ఉన్నాయన్నారు. జీఎస్టీ స్లాబుల కుదింపుతో టీవీలు, ఫ్రిజ్, ఏసీలు, ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు వాహనాలు, వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, బేకరీ ఐటమ్స్, ఇతరత్రా నిత్యవసర వస్తువులు ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోందన్నారు. దానివల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణల ఫలితంగా కేంద్రం ఏడాదికి రూ.2 లక్షల కోట్లు, రాష్ట్రం రూ.8 వేల కోట్లమేరా నష్టం జరుగుతుందన్నారు. అయితే ప్రజలు అంత మొత్తాన్ని ఆదా చేసుకోవడం తనకు ఆనందాన్ని కలిగిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటున్నారన్నారు. ప్రజల పక్షాన ఆయన ఆలోచిస్తూ వారికి ఏదైతే మంచి జరుగుతుందో దాన్ని ఎల్లప్పుడూ సమర్ధించడానికి సిద్ధంగా ఉంటారన్నారు. జీఎస్టీ సంస్కరణలను తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనకు తొలిసారి మద్దతు పలికింది చంద్రబాబేనన్నారు. ప్రజలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకునేలా జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులకు ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

## మడకశిర ఎమ్మెల్యే రాజు వెల్లడి, పాల్గొన్న తిప్పేస్వామి



మడకశిర, (చైతన్యరథం): నియోజకవర్గానికి చెందిన 67మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను మడకశిర నియోజకవర్గ శాసనసభ్యుడు టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అందజేశారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.21,03,715 విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో పేదప్రజలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధిని అందిస్తున్నారన్నారు. పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందించే ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. వైసీపీ పాలనలో సీఎంఆర్ఎఫ్ విధానాన్ని జగన్మోహన్ రెడ్డి అటకెక్కించాడన్నారు.

# సీఎం చంద్రబాబు మద్దతుతోనే జీఎస్టీ సంస్కరణలు

## జీఎస్టీ సంస్కరణలపై ప్రచారంలో పాల్గొన్న కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సంస్కరణలతో నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని తద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాట్లాడుతూ సామాన్యుల ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని అన్నారు. సూపర్ జీఎస్టి సంస్కరణలను తీసుకొచ్చి ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు నిత్యవసర ధరలు అందుబాటులోకి రానున్నాయని అంతేకాకుండా టీవీలు ఏసీలు ట్రాక్టర్ కార్లపై ధరలు తగ్గి లబ్ధిదారులకు ఎంతో మేలు చేకూరనున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వ్యాపారులు, ప్రజాలు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



**మంగళగిరి పట్టణంలో పేదలకు పించన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాతర్ల రమేష్ గోవాడ దుర్గారావు, చప్పిడి సురేంద్ర పిన్నెల నాగరాజు, భాను ప్రకాష్ సుమలత హరి తదితరులు పాల్గొన్నారు.**

# జీఎస్టీ సంస్కరణలపై విస్తృత ప్రచారం

గుంతకల్లు, (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వల్ల పేద ప్రజలకు, చిరు వ్యాపారులకు కలిగే ప్రయోజనాలపై గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురము జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, గుంతకల్ పట్టణంలో వ్యాపారస్తులకు, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గుంతకల్ పట్టణంలోని చిరు వ్యాపారులు, మెడికల్ షాపులు, వస్త్రదుకాణాలు, కిరాణా షాపులు, పండ్ల దుకాణాల వద్ద జీఎస్టీ తగ్గింపుపై ప్రచారం నిర్వహించారు. వ్యాపారులు, ప్రజలతో మమేకమై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపువల్ల చిరు వ్యాపారులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను నాయకులు స్వయంగా వివరించారు. జీఎస్టీ తగ్గింపు గురించి తెలియని ప్రజలకు తెలిసే విధంగా వ్యాపార ప్రదేశాల్లో అవగాహన కల్పించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులకు, షాపు యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు మండలం ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆర్థికంగా ఎదిగే అవకాశాలను అందిపుచ్చుకోండి

## మత్స్యకారులతో సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): సబ్సిడీతో వచ్చే బోట్లను మత్స్యకారులు తీసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర మత్స్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ రాం శంకర్ నాయక్‌లతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రాన్ని నమ్ముకొని రోజూ ప్రాణాలు పణంగా పెట్టి జీవనం సాగిస్తున్న మత్స్యకార సోదరుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లే మత్స్యకారులకు కూడా అదే విధంగా ప్రయోజనం వచ్చేలా ముఖ్యమంత్రిని ఒప్పించి, కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడానికి కృషి చేస్తామన్నారు. లైసెన్సులు సక్రమంగా పొందితే ప్రభుత్వ పథకాలన్నీ అందుతాయన్నారు. సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు, రుణ సౌకర్యాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో వచ్చిన ఈ హార్బర్లలో చిన్న జెట్టీలు ఏర్పాటు చేసి మత్స్యకారులు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, మెరైన్ అధికారులు, స్థానిక ప్రజా పతినిధులు, మత్స్యకారులు, మత్స్యకార కాపులు పాల్గొన్నారు..

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

**బెంగళూరు ఎమ్మెస్ రామయ్య ఆసుపత్రిలో చికిత్స**



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం రాత్రి బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. శ్వాస సంబంధ సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న ఆయనకు గుండె వేగం తగ్గకుండా ఉండేందుకు పేస్మేకర్‌ను అమర్చాలని వైద్యులు సూచించినట్లు ఆయన కుమారుడు ప్రియాంక ఖర్గే వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసే అవకాశం ఉందన్నారు. మంగళవారం పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నష్టంపై సమీక్ష నిర్వహించారు. వరద బాధితులకు పరిహారం కోసం ప్రధానికి లేఖ రాస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం జనరల్ వార్డులో విశ్రాంతి తీసుకుంటున్న ఖర్గేను కర్ణాటక సీఎం. సిద్ధ రామయ్య, డీసీఎం డీకే శివకుమార్ పరామర్శించారు.

## దేవతలకు ఓటేయండి

**బిహార్‌లో దసరాకు ఎన్నికల రంగు**

దసరా పండగకు అనేక రకాల నమూనాలతో నిర్వహకులు అమ్మవారి కోసం మండపాలను సిద్ధం చేస్తుంటారు. అందులో కొన్ని చరిత్ర గురించి చెబితే.. మరికొన్ని ఇటీవల జరిగిన ఘటనలను ప్రతిబింభిచేవిగా ఉంటాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు రామన్న నేపథ్యంలో బీహార్‌లోని సీతామడి ప్రాంతంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ఆకారంలో నిర్మించిన మండపం ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇందులో ఉన్న ఈవీఎంలో 17 దేవతల పేర్లు, వారికి వివిధ చిహ్నాలను ఏర్పాటు చేశారు. 18వ స్థానాన్ని నోటా కోసం రిజర్వ్ చేశారు. పేపర్ బ్యాలెట్ ఓటింగ్ విధానం గురించి కూడా తెలిసేలా తెలిసేలా వీవీప్యాట్ మెషిన్లను ఏర్పాటు చేశారు. 17మంది. దేవతల్లో అరుగురు అమ్మవార్లు, 11మంది పురుష దేవతలు ఉండడంతో ఎన్నికల్లో మహిళలకు ఉండే రిజర్వేషన్ల గురించి తెలియజేసేలా అమ్మవార్లకు 35శాతం మహిళా రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు చూపించారు.

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త ఓటర్లకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించేందుకు, ఓటింగ్ జరిగే విధానాన్ని తెలియజేసేందుకు ఈవీఎం మండపాన్ని ఏర్పాటు చేసినట్లు సరస్వతి పూజ సమితి మండపం నిర్వహకులు. పేర్కొన్నారు. దీని నిర్మాణానికి రూ.12 లక్షలు ఖర్చు అయినట్లు తెలిపారు. ప్రతి ఏడాది వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా మండపాలను ఏర్పాటు చేస్తామన్నారు. తమ మండపానికి వచ్చిన యువతకు ఎన్నికల విధానంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## ఎగురుతున్న విమానంలో ఎమ్మెల్యేతో ప్రయాణికుడి గొడవ

***- అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు***

దిల్లీ నుంచి లఖనవూ వెళ్తున్న విమానం గాల్లో ఉండగా.. ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే రాకేశ్ ప్రతాప్ సింగ్‌కు. ఓ ప్రయాణికుడికి మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యేను అసభ్య పదజాలంతో దూషించిన ప్రయాణికుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఎయిరిండియాకు చెందిన విమానం మంగళవారం దిల్లీ నుంచి లఖనవూ బయలుదేరింది. ఇదే విమానంలో అమేథీకి చెందిన గౌరీగంజ్ ఎమ్మెల్యే రాకేశ్ ప్రతాప్ సింగ్ కూడా ఉన్నారు. సమద్ అనే ఓ ప్రయాణికుడికి, ఎమ్మెల్యేకు మధ్య వాగ్వాదం జరిగింది. సమద్ తొలుత గట్టిగా అరవడంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అతనికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

ఈ క్రమంలో అతడు రాకేశ్‌ను అసభ్య పదజాలంతో తిట్టడంతో పాటు ఆయనపై దురుసుగా ప్రవర్తించాడు. విమానం గాల్లో ఉండగానే ఈ ఘటన జరిగింది. దీంతో విమానయాన సిబ్బంది కలగజేసుకొని గొడవను పరిష్కరించారు.

ఇక విమానం లఖనవూలో ల్యాండ్ అయిన తర్వాత ప్రయాణికుడిపై ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు ఫతేపూర్ జిల్లాకు చెందిన సమద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం దర్యాప్తు ప్రారంభించారు. వాక్ స్వేచ్ఛ ఉంది కదా అని, ఇతరుల గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా విలేకరులతో అన్నారు.

# మన కరెన్సీపై తొలిసారి భరతమాత చిత్రం

**వందరూపాయల నాణేన్ని విడుదల చేసిన ప్రధాని మోదీ**



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటోంది. ఢిల్లీలోని బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో జరుగుతున్న ఈ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెం, పోస్టల్ స్టాంపు విడుదల చేశారు.

అనంతరం మోదీ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం. అన్యాయంపై న్యాయం. అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుందన్నారు. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోందన్నారు. విద్య, వైద్యం, రైతులకు అనేక విధాలుగా సంఘ్ సేవలు అందిస్తోందన్నారు. మన సంస్కృతి. సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోందన్నారు. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయని గుర్తు చేశారు. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడిందని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం... మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

# నన్నేమైనా చేయండి.. కార్యకర్తల జోలికెళ్ళొద్దు!

***ముఖ్యమంత్రి స్టాలిన్‌కు నటుడు విజయ్ సందేశం***



టీవీకే పార్టీ చీఫ్, సినీ నటుడు విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటనలు వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త పర్యటనలను రెండు వారాల పాటు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే పార్టీ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇటీవల విజయ్ ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతిచెందిన ఘటన తీవ్ర విషాదం నింపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీవీకే 'ఎక్స్' వేదికగా ఓ ప్రకటన విడుదల చేసింది. "తొక్కిసలాట ఘటనలో ఆత్మీయులను కోల్పోయిన బాధ, దుఃఖం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో వచ్చే రెండు వారాల పాటు బహిరంగ సభల కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం. పర్యటనలకు సంబంధించిన కొత్త షెడ్యూల్‌ను తర్వాత ప్రకటిస్తామని మా నేత ఆమోదంతో తెలియపరుస్తున్నాం అని పార్టీ హెడ్ క్వార్టర్స్ సెక్రటేరియట్ ప్రకటించింది.

ఇప్పటికే ఈ తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు టీవీకే పార్టీ కరూర్ పశ్చిమ. జిల్లా కార్యదర్శి మరియాళన్, సౌత్ సిటీ కోశాధికారి పానారాజ్లను అరెస్టు చేసి విచారిస్తున్న విషయం తెలిసిందే. నిన్న ఓ ఎమోషనల్ వీడియోను సైతం విజయ్ విడుదల చేశారు. ఇలాంటి బాధాకరమైన పరిస్థితి ఎప్పుడూ ఎదురుకాలేదు" అన్నారు. ఈ విషాదం తర్వాత తాను కరూర్‌ను ఎందుకు సందర్శించలేదో వివరిస్తూ. "నేను కరూర్‌కు వెళ్లలేదు ఎందుకంటే, అది అసాధారణ పరిస్థితికి దారితీస్తుంది. త్వరలోనే బాధిత కుటుంబాలను కలుస్తా' అని తెలిపారు. అదే సమయంలో ఎంకే స్టాలిన్ సారథ్యంలోని డీఎంకే ప్రభుత్వానికి సైతం బలమైన సందేశం పంపారు. "సీఎం సార్.. మీకు ప్రతీకారం తీర్చుకోవాలనే ఆలోచన ఉంటే. మీరు నన్నేదైనా చేయండి. పార్టీ కార్యకర్తల్ని మాత్రం టచ్ చేయొద్దు" అని పేర్కొన్నారు.

# త్రివిధ దళాల ఏకీకరణ అత్యవసరం

**రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



సైన్యం, వాయుసేన, నౌకాదళం ఏకతాటిపైకి వచ్చి పూర్తి సమన్వయంతో పోరాటానికి దిగితే నిర్ణయాత్మక ఫలితాలను సాధించొచ్చనడానికి 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణ అని రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. భవిష్యత్తులో చేపట్టే సైనిక చర్యలన్నింటికీ ఇది గీటురాయి కావాలన్నారు. మంగళవారం ఇక్కడ భారత వైమానిక దళం నిర్వహించిన ఒక సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది మే 7-10 మధ్య పాకిస్థాన్‌లో జరిగిన ఘర్షణల్లో భారత వాయుసేనకు చెందిన సమీకృత గగనతల ఆదేశిక నియంత్రణ వ్యవస్థ, సైన్యానికి చెందిన ఆకాశ్ తీర్ గగనతల రక్షణ వ్యవస్థ, నౌకాదళ 'త్రిగుణాతో కలిసి పనిచేసిన విధానాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది ఉమ్మడి పోరాట స్ఫూర్తికి వెన్నెముకగా నిలిచిందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాలు యుద్ధరంగానికి సంబంధించి ఒక ఏకీకృత చిత్రాన్ని ఆవిష్కరించాయని, దీనివల్ల కమాండర్లు సకాలంలో నిర్ణయాలు తీసుకోవడానికి వీలయిందని ఆయన తెలిపారు. మూడు దళాల మధ్య సమన్వయం చాలా అవసరమన్నారు. చర్చలు, సంప్రదాయాలపై అవగాహన, గౌరవం ద్వారానే ఇది సాధ్యమని చెప్పారు. "త్రివిధ దళాల ఏకీకరణను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం. అది కేవలం విధాన నిర్ణయమే కాదు.. వేగంగా మారుతున్న భద్రతా వాతావరణంలో మనుగడ సాగించడానికి అత్యవసరం" అని రాజ్‌నాథ్ తెలిపారు.

ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని.. మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటాయనే నమ్మకు లేదని వైమానిక దళ ఉప అధిపతి ఎయిర్ మార్షల్ ఏకే భారతి పేర్కొన్నారు. భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమన్నారు. దీనికోసం పరిశోధనలు, అభివృద్ధిని వేగవంతం చేయాలని మంగళవారం ఢిల్లీలో జరిగిన ఏరోటెక్ ఇండియా - 2025 సదస్సులో పేర్కొన్నారు. ప్రస్తుతం స్వదేశీ ఆయుధ తయారీ చాలా తక్కువ మొత్తంలో, నెమ్మదిగా కొనసాగుతోందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఇతర దేశాలతో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పారు.

# అణు బెదిరింపులకు భయపడం

**త్రిదళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టీకరణ**

భవిష్యత్తులో యుద్ధాల స్వభావం పూర్తిగా మారిపోనుందని త్రిదళాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అణు బెదిరింపులు, రేడియోధార్మిక పదార్థాల ప్రయోగాలు వంటి వాటిని ప్రపంచదేశాలు యుద్ధతంత్రాలుగా వినియోగించే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అణ్వాయుధాల నుంచి వచ్చే రేడియోధార్మిక కాలుష్యాన్ని, జీవాయుధాలను ఎదుర్కోవడంపై భారత్‌లో శిక్షణనివ్వాల్సిన అవసరముందని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో చికిత్స తీరుతెన్నులపై నిర్దిష్ట విధానాలను రూపొందించుకోవాలన్నారు. మిలిటరీ నర్సింగ్ సర్వీసెస్ 100 ఏళ్ల ఆవిర్భావ దినోత్సవంలో ప్రసంగిస్తూఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రధాని మోదీ తమతో మాట్లాడుతూ భారత్ అణు బెదిరింపులకు ఎన్నడూ భయపడకూడదని చెప్పినట్లు వివరించారు. అందుకు అనుగుణంగా రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

## నా 'ఆకలి' తీరిస్తే..

# నీ ఆకలి తీరుస్తా!!



- గాజాలో లైంగిక దోపిడీ ఘటనలు
- దయనీయ స్థితిని ఎదుర్కొంటున్న మహిళలు

ఇజ్రాయెల్-హమాస్ మధ్య నలిగిపోతున్న గాజా ప్రజలు అత్యంత దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిలువనీడ లేక తినడానికి తిండి దొరక్క మానవతా సహాయంపై ఆధారపడి బతుకీడ్చుతున్నారు. తమ పిల్లలకింత తిండిపెట్టాలని ఆరాటపడుతూ ఏదైనా ఉపాధి దొరుకుతుందేమోనని చూసే మహిళలకు మాత్రం దారుణ పరిస్థితులు ఎదురవుతున్నాయి. వారు లైంగిక దోపిడీకి గురవుతున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఆరుగురు పిల్లల ప్రాణాలు ఎలా నిలబెట్టుకోవాలా అని ఎదురుచూస్తోన్న 38 ఏళ్ల మహిళకు ఎయిడ్ ఏజెన్సీలో ఉపాధి కల్పిస్తానని ఒక వ్యక్తి హామీ ఇచ్చాడు. అందుకు బదులుగా అతడు తనను ఖాళీగాపున్న ఒక ఇంటికి తీసుకెళ్లాడని ఆమె మీడియాకు వెల్లడించింది. "అక్కడి నుంచి ఎప్పుడు బయటపడతానా? అని అనుకున్నాను. తర్వాత అతడు 30 డాలర్లకు సమానమైన నగదు ఇచ్చాడు. కానీ ఎలాంటి ఉపాధి మాత్రం దొరకలేదు" అని వాపోయింది. ఇలా ఆరుగురు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆహారం, డబ్బు, ఉపాధి పేరిట వారు తమను లొంగదీసుకున్నారని చెప్పారు. కొంతమంది పెళ్లి పేరిట మాయమాటలు చెప్పారన్నారు. కల్లోలిత ప్రాంతాల్లో మహిళలు ఇలాంటి దుర్భరపరిస్థితులు ఎదుర్కోవడం కొత్తేంకాదని మానవతా సహాయం అందించే బృందాలు, మానవహక్కుల కార్యకర్తలు పేర్కొన్నారు. ఇలాంటి మానవతా సంక్షోభాలు ప్రజలను దుర్బలంగా మారుస్తాయని, వాటి పర్యవసానాల్లో లైంగిక హింస పెరగడం ఒకటని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రతినిధి హీథర్ బార్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక గాజా మహిళలు, బాలికల దయనీయ పరిస్థితిని వెల్లడించడానికి మాటలు కూడా రావడంలేదని విచారం వ్యక్తంచేశారు.

సహాయం పొందేందుకు లైంగిక దోపిడీ గురైన మహిళలకు తాము చికిత్స అందించినట్టు పాలస్తీనాకు చెందిన సైకాలజిస్టులు వెల్లడించారు. వారిలో కొందరు గర్భం దాల్చారని చెప్పారు. ఇలాంటి ఘటనల గురించి తమకు తెలుసని ఐరాస సంస్థలలో కలిసి పనిచేస్తోన్న మానవ హక్కుల సంస్థలు అంగీకరించడం గమనార్హం.

# అమెరికా షట్‌డౌన్



**ఆరేళ్లలో ఇదే తొలిసారి**

కీలకమైన బిల్లులకు ఆమోదం లభించకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌ను ఎదుర్కొంటోంది. ఆరేళ్ల తర్వాత తొలిసారి ఇలా జరిగింది. అర్ధరాత్రి గడువుకు ముందే రెండు నిధుల బిల్లులను సెనెట్ ఆమోదించకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్‌లోకి వెళ్లింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మొదలుకాగానే (భారత కాలమానం ప్రకారం ఉదయం 9.30కి) ఈ ప్రక్రియ ప్రారంభమైంది. తమ డిమాండ్లు నెరవేర్చని రిపబ్లికన్ స్టాపేజ్ ఫండింగ్ బిల్లును డెమొక్రాట్లు అడ్డుకోవడంతో ఈ షట్ డౌన్ మొదలైంది. దీంతో అత్యవసరం కాని సేవల కార్యకలాపాలు నిలిచిపోతాయి. అమెరికాలో లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దాదాపు 7,50,000 మందిని పని ప్రదేశంలో రిపోర్టు చేయవద్దంటారు. మిలిటరీ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ వంటి విభాగాల్లోని లక్షల మంది సిబ్బంది మాత్రం అత్యవసర సేవలు కొనసాగించాల్సి ఉంటుంది. వీరితో సెలవుల్లో కూడా పని చేయించుకొని చెక్ ఇవ్వని పరిస్థితి ఉంటుంది. షట్‌డౌన్ ముగిశాకే.. వారికి పాత వేతనాల చెల్లింపులు జరుగుతాయి. కొన్ని కాంట్రాక్టుల్లో ఈ చెల్లింపులకు ఎలాంటి హామీలు ఉండవని తెలిపింది.

**ఏ విభాగాలపై ప్రభావం...**

సోషల్ సెక్యూరిటీ, మెడికేర్ లబ్దిదారులపై దీని ప్రభావం ఉండదు. వీరికి సంబంధించిన ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రత్యేక చట్టం రూపంలో ఆమోదం తెలుపుతుంది. వీటికి వార్షిక చెల్లింపులు అవసరం లేదు. కానీ, సోషల్ సెక్యూరిటీ ఆఫీస్‌లు అందించే ప్రయోజనాలు పరిమితంగా ఉంటాయి.. నేషనల్ పార్క్ సర్వీసులు మూతపడతాయి. 2013లో వందలకొద్దీ పార్కులు, మ్యూజియంలు, ఇతర ప్రదేశాలను మూసేశారు.

ఈ మూసివేతలు వెంటనే ఆర్థిక ప్రభావం పడకపోయినా.. దీర్ఘకాలంగా కొనసాగితే మాత్రం ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. మార్కెట్లకు అంతరాయం కలిగిస్తుంది. ఇవన్నీ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. అయితే 2018లో జరిగిన షట్‌డౌన్‌తో ఈసారి కాస్త తీవ్రత ఎక్కువగా ఉండొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ షట్‌డౌన్‌లో ఉన్న ప్రతివారం ఆర్థిక వృద్ధిలో 0.1 నుంచి 0.2 పాయింట్లు తగ్గొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం చట్టసభసభ్యుల్లో రాజీ సూచనలు కనిపించడం లేదు. అమెరికాలో షట్ డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేము. 1981 నుంచి అమెరికా ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018-19 మధ్య దాదాపు 35 రోజుల పాటు మూతపడగా.. నాడు ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నారు. అమెరికా చరిత్రలోనే అది సుదీర్ఘమైన షట్‌డౌన్!

## ట్రంప్ స్క్రిప్ట్.. నెతన్యాహు డైలాగ్

**- ఖతార్‌పై దాడికి క్షమాపణలు చెప్పిన ఇజ్రాయెల్**

**- శాంతికోసం మద్దతు తెలుపుతున్నామని ప్రకటన**



హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై దాడి చేసినందుకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇటీవల ఆ దేశానికి క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. సోమవారం వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అనంతరం గాజాలో యుద్ధాన్ని ముగించాలని కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. దీనిపై తాజాగా శ్వేతసౌధం బ్లాక్ అండ్ వైట్ చిత్రాన్ని విడుదల చేసింది. అందులో ట్రంప్, ఎదురుగా కూర్చున్న నెతన్యాహు ఖతార్ నాయకులతో ఫోన్‌లో మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అయితే అప్పటికే రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చేతుల్లో పట్టుకొని.. ఆయన దానిని చదువుతున్నట్టు చిత్రంలో కనిపిస్తోంది. ఆ సమయంలో నెతన్యాహు పక్కనే కూర్చున్న ట్రంప్ ఫోన్ డయల్‌పాడ్‌ను ఒడిలో పెట్టుకొని ఉండడం గమనార్హం.దీంతో ట్రంప్ పట్టుబట్టి మరీ నెతన్యాహుతో క్షమాపణలు చెప్పించినట్టు తెలుస్తోంది. పశ్చిమాసియాలో త్వరలో యుద్ధం ముగియబోతోందని ఇటీవల ట్రంప్ ధీమాగా చెప్పారు.

అనంతరం గాజాలో పరిణామాలపై సోమవారం ట్రంప్, నెతన్యాహు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అమెరికా అధ్యక్షుడి ఒత్తిడి మేరకు ఖతార్ ప్రధాని అబ్దుల్ రహమాన్ బిన్ జస్సిమ్ అల్ థానికి ఫోన్‌లో నెతన్యాహు క్షమాపణలు చెప్పారు. గాజాలో యుద్ధాన్ని ముగించడమే కాకుండా.. పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. శాంతి కోసం మీ ప్రణాళికకు మద్దతు తెలుపుతున్నానని.. అయితే హమాస్ నుంచి మళ్లీ ఇజ్రాయెల్‌కు ముప్పు ఉండకూడదని ఆయన ఖతార్ ప్రధానితో పేర్కొన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు ఇటీవల దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. ఈ దాడులకు సంబంధించి నెతన్యాహును ట్రంప్ హెచ్చరించారు. ఖతార్ తమకు చాలా ముఖ్యమైన మిత్ర దేశమని.. దానిపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలన్నారు.

## ఎమిరేట్స్ విమానాల్లో పవర్‌బ్యాంక్‌లపై బ్యాన్

***- అమల్లోకి నేటినుంచి కొత్త నిబంధన***

యూఏఈకి చెందిన ఎమిరేట్స్ విమానాల్లో నేటినుంచి కొత్త రూల్ అమల్లోకి వచ్చింది. ఇకపై తమ ఫ్లైట్లలో పవర్ బ్యాంక్ వినియోగంపై నిషేధం విధిస్తున్నట్టు విమానయాన సంస్థ ఎమిరేట్స్ ప్రకటించింది. కొత్త నిబంధనల ప్రకారం.. ప్రయాణికులు 100 వాట్ల పవర్‌కంటే తక్కువ పవర్ బ్యాంకును బ్యాగేజీతోపాటు తీసుకెళ్లవచ్చు. కానీ, విమానంలో మాత్రం వాటిని ఉపయోగించకూడదు. దీంతో ఇకపై ఎమిరేట్స్ ప్రయాణికులు విమానంలో స్మార్ట్‌ఫోన్లు, టాబ్లెట్లువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంకులు ఉపయోగించే అవకాశం లేదు. విమానాల్లో ప్రయాణాల సమయాల్లో ప్రయాణికులు ఎక్కువగా పవర్ బ్యాంక్‌లను వినియోగిస్తుండడం వల్ల ఆన్‌బోర్డు విమానాలలో లిథియం బ్యాటరీలపై ప్రభావం పడుతున్న నేపథ్యంలో ఇలా నిషేధం విధించినట్టు విమానయాన సంస్థ తెలియజేసింది. విమానాల్లో తీసుకురావడానికి ఆమోదించిన పవర్ బ్యాంకులకు సంబంధించిన స్పష్టమైన సామర్థ్య రేటింగులను వినియోగదారులు ముందుగానే ఎయిర్‌లైన్స్‌కు తెలియజేయాలి.. వాటిని ఓవర్‌హెడ్ కంపార్ట్‌మెంట్లలో కాకుండా సీటు జేబులో లేదా ముందు సీటుకింద మాత్రమే ఉంచాలని ఎమిరేట్స్ పేర్కొంది.



# పాక్ బలగాల కాల్పులు.. పీవోకేలో పదిమంది మృతి

పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్పుర ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ "షటర్-డౌన్.. వీల్-జామ్" పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారు లను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళన కారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి. ప్రస్తుత నిరసనలు ప్లాన్ ఏ అని, ఇంకా తమ వద్ద వేరే ప్లాన్లు ఉన్నాయని ఏఏసీ లీడర్ షౌకత్ నవాజ్ మీర్ పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**సొంత ప్రజలపైనే డ్రోన్లతో దాడి**

పాకిస్థాన్ భారీస్థాయిలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. బలోచిస్థాన్ సొంత ప్రజలపైనే దాడులు చేస్తోంది. పాక్ సేనలు వాడుతోన్న శతఘ్నులు, మోర్టార్లతో కుజ్దార్ జిల్లాలోని జెహ్రీ ప్రాంత ప్రజలు వణికిపోతున్నారు. నాలుగు రోజులుగా డ్రోన్లతో జరుగుతోన్న ఈ ఆపరేషన్‌లో ప్రజలు లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయారు. వారికి ఆహారం, ఇంధనం కొరత ఏర్పడిందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. వరుస బాంబు దాడులతో పత్తి పొలాలన్నీ ధ్వంసమయ్యాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నాయి. చశ్మా ప్రాంతంలో శతఘ్నులు, మోర్టార్ల కారణంగా మరణాలు సంభవించినట్టు సమాచారం. ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో పూర్తిస్థాయి సమాచారం అందుబాటులో లేదు. బలోచ్ లిబరేషన్ ఆర్మీ, బలోచిస్థాన్ లిబరేషన్ ఫ్రంట్ లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయి. వాటి అధీనంలో ఉన్న జెహ్రీని తిరిగి స్వాధీనం చేసుకొనే లక్ష్యంతో పాక్ సేనలు ఈ దాడులు చేస్తున్నాయి. ఇటీవల కూడా పాక్ సొంత ప్రజలపై దాడులు చేసిన సంగతి తెలిసిందే. గతనెల ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలోని మాత్రే దారా గ్రామంపై ఫైటర్ జెట్లు ఎల్ఎస్-6 రకం 8 బాంబులను జార విడిచాయి. దాంతో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. పాకిస్థాన్ చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా గతంలో ఈ ప్రావిన్స్‌లో దాడులు చేసింది. ఈ ఏడాది జనవరిలో అంతకుముందు నెలతో పోలిస్తే ఉగ్రదాడులు 42 శాతం పెరిగాయి. ఈ విషయాన్ని పాక్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ స్టడీస్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బలోచిస్థాన్ తర్వాత అత్యధికంగా ఉగ్రదాడులు జరిగేది ఈ ప్రావిన్స్‌లోనే.

# ఐదు బోర్డుల చెంతకు ట్రోఫీ వివాదం

- పీసీబీ చీఫ్‌కు కష్టాలు తప్పవా..
- ట్రోఫీ ఇచ్చేందుకు ఆయన కండిషన్

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ వ్యవహారశైలిపై భారత క్రికెట్ నియంత్రణ మండలి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విజేతగా నిలిచిన టీమ్ ఇండియాకు ట్రోఫీ దక్కకూడదని నఖ్వీ దానిని తనతో పాటు తీసుకుపోవడంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి టీమ్ ఇండియా ఆసియా కప్‌ను గెలుచుకుంది. పీసీబీ ఛీఫ్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి భారత జట్టు నిరాకరించింది. పాకిస్థాన్ అంతర్గత మంత్రి, భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అయిన నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకోకూడదని భారత జట్టు భావించింది. దీంతో నఖ్వీ ఆసియా కప్ ట్రోఫీని, మెడల్స్‌ను తనతో పాటు హెూటల్‌కు తీసుకెళ్లిపోయారు. ఇప్పటికీ ఆ ట్రోఫీలు, మెడల్స్ నఖ్వీ బస చేస్తున్న హెూటల్‌లోనే ఉన్నాయి. నఖ్వీ తీరుపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. అలా ట్రోఫీని ప్రైవేట్ ప్లేస్‌కు తీసుకెళ్లే అధికారం నఖ్వీకి లేదని స్పష్టం చేసింది. నవంబర్‌లో దుబాయ్‌లో జరిగే ఆసియా ఏసీసీ సమావేశంలో నఖ్వీని ఏసీసీ అధ్యక్షుడిగా తొలగించాలని బీసీసీఐ పావులు కదుపుతోంది. కాగా, భారత జట్టుకు ట్రోఫీ ఇచ్చేందుకు నఖ్వీ సిద్ధంగానే ఉన్నారట. అయితే నిర్వాహకులు ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తే, ఆ ట్రోఫీని తన చేతుల మీదుగానే భారత జట్టుకు అందజేస్తానని నఖ్వీ కండిషన్ పెట్టారట. ఈ కండిషన్‌కు బీసీసీఐ అంగీకరించలేదని సమాచారం.



**ఐదు బోర్డుల చెంతకు...**

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్లో విజేతగా నిలిచిన భారత జట్టుకు ప్రదానం చేయాల్సిన ట్రోఫీ విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. మంగళవారం జరిగిన ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లోనూ ఎలాంటి నిర్ణయం తీసుకోలేక పోయారు. ఈ సమస్య పరిష్కార బాధ్యతలను ఏసీసీలోని ఐదు టెస్ట్ దేశాలకు వదిలేశారు. దీంతో భారత్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ బోర్డులు చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోనున్నాయి. ఈ వివాదంపై ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని బీసీసీఐ ఈపాటికే హెచ్చరించింది. ఏసీసీ చీఫ్‌గా ఉన్న మొహిసిన్ నఖ్వీ పాకిస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా ఉండడంతో.. ఆదివారం జరిగిన ఆసియా కప్ ఫైనల్ గెలిచిన అనంతరం అతడి చేతుల మీదుగా ట్రోఫీని అందుకొనేందుకు భారత్ నిరాకరించింది. దీంతో ట్రోఫీతోపాటు టీమిం డియాకు ఇవ్వాల్సిన మెడల్స్‌ను నఖ్వీ తన హెూటల్ రూమ్‌కు తరలించినట్టు ఆరోపణలు వచ్చాయి. కాగా, నఖ్వీ అధ్యక్షతన జరిగిన ఏసీసీ ఏజీఎం సమావేశంలో బీసీసీఐ ప్రతినిధులుగా రాజీవ్ శుక్లా, ఆశిష్ షేరల్ వర్చువల్‌గా పాల్గొన్నారు.



## తొలి టీ20లో ఆస్ట్రేలియా విజయం

న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసింది. టిమ్ రాబిన్‌సన్ 66 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 106 పరుగులు చేశాడు. అనంతరం లక్ష్య సాధనలో ఆస్ట్రేలియా 16.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 185 పరుగులతో విజయం సాధించింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ 43 బంతుల్లో 85 పరుగులు చేసి విజయంలో కీలకపాత్ర పోషించాడు. ట్రావిస్ హెడ్ 18 బంతుల్లో 6 ఫోర్లతో 31 పరుగులు చేశాడు.

## ప్రపంచ పారా అథ్లెటిక్స్‌లో సత్తా

న్యూఢిల్లీ: వరల్డ్ పారా అథ్లెటిక్స్ జావెలిన్ త్రోలో ఫేవరెట్ సుమీత్ అంటిల్ వరుసగా మూడో పసిడి సాధించగా.. ఎఫ్-44 విభాగంలో సందీప్ సంజయ్ సాగర్, సందీప్ చౌధురి స్వర్ణ, రజతాలు కొల్లగొట్టారు. మంగళవారం జరిగిన పురుషుల ఎఫ్-64 ఫైనల్లో సుమీత్ 71.37 మీ. దూరం విసిరి టాప్‌లో నిలిచాడు. 2023, 2024లో కూడా అంటిల్ పసిడి పతకాలు నెగ్గాడు. పురుషుల ఎఫ్-44 కేటగిరీలో సందీప్ సాగర్ 62.82 మీటర్లు విసిరి టాప్‌లో నిలిచాడు. చౌధురి 62.67 మీటర్ల దూరం విసిరి రజతం దక్కించుకొన్నాడు. పురుషుల ఎఫ్-56 డిస్కస్ త్రోలో యోగేష్ కథూనియా 42.49 మీ. దూరం విసిరి రజతం సాధించాడు. కాగా, తెలంగాణకు చెందిన బానోతు అకీరా నందన్ పురుషుల 400 మీటర్ల టీ38 కేటగిరి హీట్-1లో 50.55 సెకన్ల టైమింగ్‌తో ఫైనల్‌కు అర్హత సాధించాడు.

## మహిళల వన్డే వరల్డ్ కప్..
# న్యూజిలాండ్‌పై ఆసీస్ ఘనవిజయం

మహిళల ప్రపంచకప్‌లో బుధవారం న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 326 పరుగుల భారీ స్కోరు చేసి అలౌట్ అయింది. ఆ జట్లులో గార్డెనర్ 83 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 115 పరుగులు చేసింది. లిచ్‌ఫీల్డ్ 45 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 43.2 ఓవర్లలో 237 పరుగులకు ఆలౌట్ అయింది. సోఫియా డివైన్ 112 పరుగులు చేసింది.







## హిమాన్షు జోడీకి పసిడి

న్యూఢిల్లీ: జూనియర్ షూటింగ్ వరల్డ్ కప్‌లో భారత క్రీడాకారుల జోరు కొనసాగుతోంది. మంగళవారం జరిగిన పోటీల్లో భారత్‌కు ఓ స్వర్ణం, రజతం, కాంస్యంతో కలిపి మూడు పతకాలు దక్కాయి. 10 మీట ర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత ద్వయం హిమాన్షు/ఇషా అనిల్ తక్సాలే విజేతగా నిలిచింది. నరేన్/శాంభవి రన్నరప్‌గా నిలవడంతో రజతం భారత్ ఖాతాలో చేరింది. ట్రాప్ ఈవెంట్‌లో వినయ్ చంద్రావత్ కాంస్యం దక్కించుకున్నాడు.

# సాదాసీదా నేపథ్యం..జాతీయ జట్టు వరకు

**హైదరాబాద్ నుంచి తిలక్‌వర్మ జైత్రయాత్ర కొనసాగిందిలా...**

హైదరాబాద్ గర్వపడే 22 ఏళ్ల తిలక్ వర్మ ఇప్పుడు భారత క్రికెట్ ప్రపంచంలో సరికొత్త స్టార్ ఆటగాడిగా వెలుగులోకి వచ్చాడు. చిన్న వయస్సులోనే క్రికెట్ వైపు వచ్చిన యువ క్రికెటర్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్రైవేట్ కోచింగ్ తీసుకోవడం సవాలుగా మారింది. ఆ సమయంలో అతని తొలి కోచ్ సలాం బయాశ్ అండగా నిలిచారు. క్రికెట్ పరికరాలు, ఆర్థిక సహాయం అందించి తిలక్‌ను ప్రోత్సహించారు. ఈ సహాయంతో 2018-19 సీజన్‌లో కేవలం 16 ఏళ్ల వయస్సులో హైదరాబాద్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో తిలక్ అడుగుపెట్టాడు. 2019లో తిలక్ భారత-19 వరల్డ్‌కప్ జట్టులో చోటు సంపాదించాడు. ఆ టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్‌కు చేరినప్పటికీ బంగ్లాదేశ్ చేతిలో ఓటమిపాలైంది. 6 మ్యాచ్‌లలో 86 పరు గులు సాధించిన తిలక్, తన ప్రతిభతో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ఆ తర్వాత 2021-22 ముస్తాక్ అలీ ట్రోఫీలో హైదరాబాద్ తరఫున 7 ఇన్నింగ్స్‌లలో 215 పరుగులు, 147.26 స్ట్రైక్ రేట్‌తో తిలక్ అదరగొట్టాడు. ఈ ప్రదర్శన అతని టీ20 సామర్థ్యాన్ని నిరూపిం చింది.

**ఐపీఎల్..జాతీయ జట్టులో అరంగేట్రం**

తిలక్ ప్రతిభ ఐపీఎల్‌లోనూ వెలుగులోకి వచ్చింది. 2022లో ముంబై ఇండియన్స్ అతన్ని 1.70 కోట్లకు కొనుగోలు చేసింది. డెబ్యూ సీజన్‌లో 397 పరుగులు, 2023లో 343 పరుగులతో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. 2023 ఆగస్టులో వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో తిలక్ జాతీయ జట్టులో అడుగుపెట్టాడు. తొలి మ్యాచ్‌లో 22 బంతుల్లో 39 పరుగులతో ఆకట్టుకున్నాడు. అయినప్పటికీ భారత్ 4 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ప్రదర్శన అతని సామర్థ్యాన్ని చాటింది.

**సాదాసీదా నేపథ్యం**

హైదరాబాద్‌లోని సామాన్య కుటుంబంలో తిలక్ జన్మించాడు. అతని తండ్రి నంబూరి నాగరాజు (ఎలక్ట్రిషియన్), తల్లి గాయత్రి దేవి (గృహిణి) సహకారంతో తన కలలను సాకారం చేసుకున్నాడు. ఆసియాకప్‌లో అద్భుతం చేశాడు. తిలక్ శరీరంపై శివుడు, గణపతి, ఓం నమః శివాయా వంటి టాటూలు అతని ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తాయి.




# 'శశిరేఖ'గా నయనతార



అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నుంచి “మన శంకర వరప్రసాద్ గారు” అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రానుండటం తెలిసిందే. ఈ సినిమాలో మరో హీరో వెంకటేష్ కూడా కనిపించబోతున్నాడు. అలాగే, సినిమాలో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా అనిల్ రావిపూడి సినిమా గురించి అప్‌డేట్ షేర్ చేశారు. నయనతార పాత్రను పరిచయం చేస్తూ అనిల్ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్టు అనిల్ రావిపూడి తెలిపారు. నయనతారతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అనిల్ రావిపూడి చెప్పారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని ఆమె తెచ్చారని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్టు మేకర్స్ ఇప్పటికే చెప్పారు. ఇక అక్టోబర్ 5నుంచి వెంకటేశ్ షూటింగ్‌లో భాగం కానున్నారట. సాహు గారపాటి, సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# స్లీపింగ్ డిజార్డరే పెద్ద సమస్య..



నిద్ర పోవడం కోసం రోజూ కష్టపడతానని అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తెలిపారు. అతికష్టంమీద రోజుకు 4 గంటలు నిద్ర పోతానన్నారు. స్లీపింగ్ డిజార్డర్ ఉందని అందుకే తనకు నిద్ర రాదన్నారు. హీరోగా, ప్రొఫెషనల్ రేసర్‌గా రికార్డులు సృష్టించే అజిత్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు సంబంధించిన కొన్ని విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియా గురించి మాట్లాడారు. అద్భుతాలు చేయడానికి సోషల్ మీడియా గొప్ప సాధనమన్నారు. దానినుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని తెలిపారు.

“అంతర్జాతీయ ప్రేక్షకులు కూడా భారతీయ సినిమాలు, సిరీస్‌లు చూడడం ప్రారంభించాలని కోరుకుంటున్నా. కొరియన్ డ్రామాలు చూసి కొరియన్ నేర్చుకున్నట్టు నా స్నేహితులు చెప్పారు. నాకూ అలా చూడాలని ఉన్నప్పటికీ సమయం దొరకదు. పైగా నాకు స్లీపింగ్ డిజార్డర్ ఉంది. అందువల్ల నిద్ర రావడం చాలా కష్టం. విరామ సమయంలో, ప్రయాణాలు చేసేటప్పుడు నిద్ర పోవడానికి ప్రయత్నిస్తుంటాను. ఎంత కష్టపడినప్పటికీ రోజులో 4 గంటలకు మించి నిద్ర పోలేను” అని అజిత్ తెలిపారు.

ఇక రేసర్‌గా తన ప్రయాణం, ట్రాక్‌పై జరిగిన ప్రమాదాల గురించి ప్రస్తావించారు. “నాకు జరిగిన ప్రమాదాలపై వచ్చే ప్రతి వార్త చదువుతాను. ఈ రంగంలో ప్రమాదాలు జరగడం సహజం. రేసింగులో ఉన్న ఎవరిని అడిగినా గాయాలు అందులో భాగమనే చెబుతారు. ఈ కార్లను ప్రత్యేకంగా తయారు చేస్తారు. డ్రైవర్ భద్రతకే అధిక ప్రాధాన్యమిస్తారు. అందుకే ప్రమాదాలు జరిగినా అవి తీవ్రతరం కావు. ప్రాణాలకు ప్రమాదం జరిగే పరిస్థితులు చాలా తక్కువ” అని చెప్పారు.

# నాదీ.. అదే మాట!

గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి రిప్లై రూపంలో స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్టు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్టు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్టు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్పదంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది.

సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్టైన్మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. “నా కెరీర్లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానులు సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింది” అని పేర్కొన్నారు.



# ప్రభాస్ స్పిరిట్‌లో సెబాస్టియన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కెరీర్‌లో తన నెక్స్ట్ మూవీని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా డైరెక్షన్‌లో ‘స్పిరిట్’గా చేస్తున్నాడు. సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. సినిమాను ఎప్పుడెప్పుడు ప్రారంభిస్తారా అని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా, ఇప్పటివరకు ఎప్పుడూ చూడని బ్రూటల్‌అవతారంలో కనిపించనున్నారని తెలుస్తోంది. ఇక సినిమాలో దీపికా పదుకొణే స్థానంలో త్రుప్తి దిమ్రి ఫీమేల్‌లీడ్‌గా నటించనుంది. అయితే, తాజాగా మలయాళ సుందరి మడోన్నా సెబాస్టియన్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. కానీ, ఈ సినిమాలో ఆమె సెకండ్ లీడ్‌గా వస్తుందా? లేక నెగటివ్ షేడ్స్‌లో నటిస్తుందా? అనేది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఇకపోతే, సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో, సంజయ్ దత్ ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారని టాక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి.

# పోలీస్‌కు ఐబొమ్మ సవాల్

సినిమా, ఓటీటీ పైరసీ కేసులో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటీవల థియేటర్లలో రికార్డ్‌చేసే వారితో పాటు.. సర్వర్లు హ్యాక్ చేస్తున్న ప్రధాన నిందితులను అరెస్టు చేశారు. దర్యాప్తు క్రమంలో ఐబొమ్మ వెబ్‌సైట్‌పై దృష్టి పెట్టడం తో దాని నిర్వాహకులు పోలీసులకు సవాల్ విసిరారు. దానిని ఛాలెంజింగ్‌గా తీసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఆ వెబ్సైట్ కోసం పనిచేస్తున్న నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బిహార్, ఉత్తరప్రదేశ్‌లో ఐబొమ్మకు ఏజెంట్లు ఉన్నట్టు గుర్తించారు. మరోవైపు ఓటీటీ కంటెంట్‌ను తస్కరిస్తూ నిర్వాహకులకు తలనొప్పిగా మారడంతో ఐబొమ్మని కట్టడి చేసేందుకు విచారణ వేగవంతం చేశారు. ఈక్రమంలో ఆ పైరసీ వెబ్సైట్ నుంచి తెలుగులో ఓ ప్రకటన వెలువడటం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అయింది. సినిమాలకు అనవసర బడ్జెట్ పెట్టి దాని రికవరీని ప్రేక్షకులపై రుద్దుతున్నారని ఐబొమ్మ ప్రకటనలో పేర్కొంది. దీనివల్ల చివరికి సాధారణ ప్రేక్షకులు, ముఖ్యంగా మధ్యతరగతివాళ్లు బాధపడుతున్నారని తెలిపింది. కెమెరాల సాయంతో థియేటర్లో మూవీలను రికార్డు చేసి ప్రింట్స్ విడుదల చేస్తున్న వెబ్‌సైట్లపై దృష్టిపెట్టాలని పోలీసులకు సూచించింది. తాము ఏ దేశంలో ఉన్నా భారతదేశం, అందులోను తెలుగు వారి కోసం ఆలోచిస్తామంటూ చెప్పడం గమనార్హం.

# స్ట్రీమింగ్‌కి లిటిల్‌హార్ట్స్..

రీసెంట్‌గా టాలీవుడ్‌నుంచి వచ్చిన సూపర్ హిట్ చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ యూట్యూబర్ మౌళి తనూజ్ హీరోగా అరంగేట్రం చేస్తూ శివాని నాగారం హీరోయిన్‌గా రిలీజ్ చేసుకున్న చిత్రం లిటిల్ హార్ట్స్ ఒకటి.యూత్, ఫ్యామిలీస్‌లో మంచి హిట్‌టాక్ తెచ్చుకుని.. సాలిడ్ వసూళ్లు అందుకున్న సినిమా భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇలా మేకర్స్‌కి డిస్ట్రిబ్యూటర్స్‌కి మంచిలాభాలు అందించిన సినిమా ఫైనల్‌గా ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది.సినిమా హక్కులు ఈటీవీ విన్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. లిటిల్ హార్ట్స్ చిత్రం నేటినుంచే అందుబాటులోకి వచ్చేసింది.మరి థియేటర్స్‌లో ఉన్న కంటెంట్ కంటే మరికొన్ని కామెడీ సీన్స్‌తో ఈసారి స్ట్రీమ్ అవుతుంది.ఇక ఈ చిత్రానికి సాయిమార్తాండ్ దర్శకత్వం వహించగా,ఆదిత్య హాసన్ నిర్మాణం వహించారు. అలాగే ఈటీవీ విన్, బన్నీవాస్ సమర్పణలో చిత్రం విడుదలకి వచ్చింది.

